ప్రతి అక్షరం ప్రజాహితం


RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -283 పేజీలు - 08 వెల - 04/-

శుక్రవారం 22 ఆగస్టు 2025

కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

విజిలెన్స్ అధికారులను అప్రమత్తం చేసిన సిఎం

ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని కలెక్టర్లకు సిఎస్ ఆదేశం

## ఎరువుల కొరత లేకుండా

# చర్యలు

**అమరావతి,ఆగస్టు 22ఆంధ్ర ప్రగతి:**రాష్ట్రంలో ఎరువులు, పురుగుమందుల లభ్యత, సరఫరా అంశంపైనా సీఎం సమీక్ష చేశారు. ఎరువుల కొరత అనే సమస్య లేకుండా అధికార యంత్రాంగం పనిచేయాలని సూచించారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, దారి మళ్లించినా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విజిలెన్స్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి ఎరువులు దారి మళ్లకుండా, ధర పెరగకుండా మిగతా2లో...

# అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదు

దీనిపై చట్టం తీసుకుని వస్తే వ్యతిరేకిస్తే ఎలా

బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ వెల్లడి



2లో

## ఓట్ల తొలగింపులో రాజకీయ పార్టీల


# తీరుపై విస్మయం

బూత్ స్థాయిలో ఓటర్లకు సాయం చేయాలని సుప్రీం సూచన

ఓటు సవరణకు గడువు పెంచాలని ఇసికి ఆదేశం



**న్యూఢిల్లీ,ఆగస్టు 22ఆంధ్ర ప్రగతి::**బిహార్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ వివాదంపై సుప్రీం కోర్టు విచారణ కొనసాగింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చి బెంచ్ విచారణ చేపట్టింది. డిలీట్ చేసిన ఓటర్ పేర్లను సరిదిద్దే విషయంలో రాజకీయ పార్టీలు అచేతనంగా ఉండటంపై న్యాయస్థానం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. వీరు వెళ్లి సవరణలో పాల్గొనాలని సూచించింది. రాజకీయ పార్టీలు చొరవతో ముందుకు రావాలని కోరింది. అదే సమయంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఓటర్ ఫ్రెండ్లీగా ఉండాలని పునరుద్ఘాటించింది. డిలీట్ చేసిన పేర్ల విషయంలో ఆధార్ కార్డు లేదా.. ఏదైనా ఆమోదయోగ్య పత్రంతో పాటు చేసే ఆన్‌లైన్ సబ్మిషన్లను అనుమతిస్తాం అని న్యాయస్థానం పేర్కొంది. పేర్ల తొలగింపులపై భారీ సంఖ్యలో ప్రజల నుంచి స్పందన వస్తే దరఖాస్తు సమర్పణల తుది గడువును ఎందుకు పొడిగించకూడదని జస్టిస్ కాంత్ మిగతా2లో...



## దేశానికి రోల్ మోడల్‌గా

# నైపుణ్య పోర్టల్

- అధికారులతో సమీక్షించిన మంత్రి లోకేశ్

**అమరావతి,ఆగస్టు 22ఆంధ్ర ప్రగతి::**ఓవైపు సంక్షేమం.. మరోవైపు అభివృద్ధిపై ఫోకస్ పెట్టిన ప్రభుత్వం.. కొత్త ఉద్యోగాలు సృష్టించేందుకు చర్యలు తీసుకుంటుంది.. ఇక, ఉద్యోగ, ఉపాధి కల్పన కోసం యువత, పరిశ్రమలను అనుసంధానించేలా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకురానున్న నైపుణ్యం పోర్టల్ ను దేశానికే రోల్ మోడల్ గా నిలిచేలా తీర్చిదిద్దాలని విద్య, ఐటీ శాఖల మిగతా2లో...

## సాస్కి పూర్వోదయ పథకం

# తరహాలో నిధులు

నిర్మలా సీతరామన్‌కు సిఎం చంద్రబాబు వినతి



**న్యూఢిల్లీ,ఆగస్టు 22ఆంధ్ర ప్రగతి:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. రాష్ట్రంలో చేపట్టను న్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థికసాయం అందించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. సాస్కి, పూర్వోదయ పథకం తరహాలో రాష్ట్రానికి నిధులు కేటాయించాలని చంద్రబాబు కోరినట్లు- సమాచారం. ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగడియాతోనూ సీఎం సమావేశమయ్యారు. సీఎం చంద్రబాబుతో పాటు- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు ఉన్నారు. ఎకనమిక్ -టైమ్స్ నిర్వహించే వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సులో సీఎం పాల్గొననున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు మిగతా2లో...



# నక్సల్స్‌కు జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మద్దతు

అందుకే అవినీతి కేసుల్లో సమస్య రాకుండా చట్టం

విపక్షాల అభ్యర్థి సుదర్శన్ రెడ్డి వామపక్షవాది

కేరళల పర్యటనలో హోంమంత్రి అమిత్ షా

**తిరువనంతపురం,ఆగస్టు 22ఆంధ్ర ప్రగతి:** విపక్షాల తరపున ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీచేస్తున్న జస్టిస్ బీ సుదర్శన్‌రెడ్డి కారణంగా దేశంలో నక్సలిజం బలపడిందని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్‌షా ఆరోపించారు. సల్వాజుడుం కేసులో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి తీర్పు ఇవ్వకపోయి ఉంటే 2020 కన్నా ముందుగానే దేశంలో వామపక్ష తీవ్రవాదాన్ని అంతమొందించి ఉండేవారమని పేర్కొన్నారు. మలయాళం పత్రిక మనోరమ న్యూస్ కాన్‌క్లేవ్‌ను ప్రారంభించిన సందర్భంగా అమిత్‌షా మాట్లాడారు. ఉప రాష్ట్రపతి పదవికి తమ అభ్యర్థిగా సుదర్శన్‌రెడ్డిని ఎంపిక చేసుకోవడంతోనే కేరళలో కాంగ్రెస్ పార్టీ విజయావకాశాలు మరింత దిగజారాయని అన్నారు. 'సుదర్శన్‌రెడ్డి అనే వ్యక్తి నక్సలిజానికి సాయం చేశారు.ఆయన సల్వా జుడుం తీర్పునిచ్చారు. సల్వా జుడుం తీర్పు ఇవ్వకపోయి ఉంటే నక్సల్స్ ఉగ్రవాదం 2020నాటికే అంతమై ఉండేది. నక్సల్స్ సిద్ధాంతాలతో స్ఫూర్తి పొందినందునే ఆయన సల్వాజుడుం తీర్పునిచ్చారు' అని అమిత్‌షా వ్యాఖ్యానించారు. మావోయిస్టులపై పోరాటంలో భాగంగా గిరిజన మిగతా2లో...

## స్మార్ట్ కార్డుతో

# రేషన్ పంపిణీ

- అక్రమాలకు చెక్ పెట్టేలా చర్యలు
- మీడియాతో మంత్రి నాదెండ్ల మనోహర్



**అమరావతి,ఆగస్టు 22ఆంధ్ర ప్రగతి:** టెక్నా లజీ వినియోగంతో పారదర్శకతతో సంక్షేమం అందేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. సుపరిపాలనలో భాగంగా అనేక సంస్కరణలు తీసుకువచ్చామని ఉద్ఘాటించారు. ఈ నెల 25వ తేదీ నుంచి స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ ప్రారంభిస్తామని వెల్లడించారు.శుక్రవారం విజయవాడలో మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటించారు. మీడియాతో ఆయన మాట్లాడారు.ఈనెల 25వ తేదీన 9 జిల్లాల్లో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. వచ్చెనెల 15 తేదీ వరకు నాలుగు విడతల్లో మిగతా2లో...



2లో

# సీపీఐ అగ్రనేత సురవరం కన్నుమూత

అనారోగ్య కారణాలతో హైదరాబాద్‌లో తుదిశ్వాస

విద్యార్థి నేత నుంచి సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు కొనసాగిన ప్రస్థానం

తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో మద్దతు ఇచ్చిన నేత

నల్లగొండ నుంచి రెండుసార్లు ఎంపీగా ప్రాతినిధ్యం

సురవరం మృతిపై పలువురు ప్రముఖుల సంతాపం

తెలంగాణ మట్టిబిడ్డ సుధాకర్‌రెడ్డి: కేసీఆర్



# పార్టీ బలోపేతంపై చంద్రబాబు ఫోకస్...

25 పార్లమెంటు నియోజకవర్గాలకు పరిశీలకులు

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# ఓట్ల తొలగింపులో రాజకీయ పార్టీల తీరుపై విస్మయం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు. మరోవైపు ఈ ప్రక్రియలో బిహార్ రాజకీయ పార్టీలు కూడా భాగస్వాములై తమ బూత్ స్థాయి ఏజెంట్లతో ఓటర్లకు సాయం చేయాలని కోర్టు పేర్కొంది. సూచించిన 11 పత్రాలు లేదా ఆధార్ ఏదైన ఒక దానిని సమర్పించి.. పేరు తొలగింపుపై అభ్యంతరాలు తెలియజేస్తూ.. పేరు తిరిగి చేర్చాలనే దరఖాస్తు ఇవ్వాలని వెల్లడించింది. అదే సమయంలో రాజకీయ పార్టీల మధ్య వివాదాలకు ఓటర్లకు లంకె పెట్టకూడదని జస్టిస్ కాంత్ సూచించారు. ?బిహార్(ఇఠశస)లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్)లో తీవ్ర స్థాయిలో అవకతవకలు జరిగాయాంటూ దుమారం రేగింది. దీనిని సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో దాఖలైన పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఇప్పటికే ఎస్ఐఆర్ కింద తొలగించిన 65 లక్షల మంది పేర్లను కోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల కమిషన్ వెల్లడించింది. తొలగించిన ఓటర్ల పేర్లను వెల్లడించాలని విపక్షాలు కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో రాజకీయ పార్టీలో వెళ్లి ఓటు నమోదును పూర్తి చేయించాలని సూచించింది.

# దేశానికి రోల్ మోడల్‌గా నైపుణ్య పోర్టల్

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో నైపుణ్య విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి నారా లోకేష్.. ఈ సందర్భంగా నైపుణ్యం పోర్టల్ ను మెరుగ్గా తీర్చిదిద్దేందుకు చేపడుతున్న చర్యలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.. సెప్టెంబర్‌లో నైపుణ్యం పోర్టల్ ప్రారంభానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు..పీఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్‌తో నైపుణ్యం పోర్టల్ ను అనుసంధానించాలని సూచించారు నారా లోకేష్. నైపుణ్యం పోర్టల్ డెమోను ఈ సందర్భంగా మంత్రి లోకేష్ పరిశీలించారు. దేశంలో ఎక్కడా ఇలాంటి పోర్టల్ ను అభివృద్ధి చేయలేదన్నారు లోకేష్.. రాష్ట్రంలోని నైపుణ్య కేంద్రాలతో పాటు- న్యాక్, సీడాప్ ను పోర్టల్ తో అనుసంధానిం చనున్నట్లు- అధికారులు వివరించారు. ఏడాదికి 50 వేల మంది యువతకు శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటు-ందని తెలిపారు. ఇప్పటికే 36 రంగాలకు సంబంధించి 3 వేలకు పైగా జాబ్ కేటగిరీలను పోర్టల్‌లో ఎన్ రోల్ చేసినట్లు- అధికారులు వివరించారు.. పరిశ్రమ అవసరాలకు తగ్గట్లు-గా యువతను సన్నద్ధం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇదే సమావేశంలో ఇంటర్ విద్యకు సంబంధించిన పలు అంశాల పై చర్చించారు. దృష్టి లోపం గల విద్యార్థులు ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో చేరేందుకు అనుమతి మంజూరు చేసారు. వారికి మరిన్ని సదుపాయాలు కల్పించాలని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు..

# సాస్కి, పూర్వోదయ పథకం తరహాలో నిధులు

(మొదటి పేజీ తరువాయి)

నాయుడు ఢిల్లీలో పర్యటిస్తున్నారు. పలువురు కేంద్రమంత్రులను కలిసి ఏపీ అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై చర్చిస్తున్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు షెడ్యూల్ బిజీ బిజీగా ఉంది. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు సమావేశం అయ్యారు.ఏపీకి ఆర్థిక సహాయంపై ఈ భేటీ-లో చర్చించారు. రాష్ట్రంలో చేపట్టిన పలు ప్రాజెక్టులకు ఆర్థిక సాయం కోరారు. ఏపీలో అభివృద్ధి కార్యక్రమాలను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం వివరించారు. సాస్కితో పాటు- పూర్వోదయ పథకం తరహాలో కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా ఏపీకి నిధులు కేటాయించాలని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. దాదాపు 50 నిమిషాల పాటు- ఈ సమావేశం కొనసాగింది. ఈ భేటీ-లో ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, తెలుగుదేశం ఎంపీలు పాల్గొన్నారు.

# సిపిఐ కార్యదర్శిగా కూనంనేని

**● వరుసగా రెండోసారి ఎన్నిక**

**హైదరాబాద్,ఆగస్టు 22ఆంధ్ర ప్రగతి:** సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ప్రజాగొంతుక, పీడిత ప్రజల ఆశాజ్యోతి, శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. మేడ్చల్ జిల్లా గాజుల రామారంలోని కామ్రేడ్ పొట్లూరి నాగేశ్వర రావు నగర్‌లో గత మూడు రోజులుగా జరుగుతున్న సిపిఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల్లో శుక్రవారం సాంబశివ రావును ఎన్నుకున్నారు. ఈ మేరకు సిపిఐ పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. కొత్తగూడెం శాసనస భ్యుడిగా ఉన్న సాంబశివరావు ప్రస్తుతం సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్నారు. పార్టీ మహా సభల సందర్భంగా ఆయనను రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సాంబశివ రావు పార్టీ జాతీయ నేతలు, రాష్ట్ర నేతలు, నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# అమరావతిపై వైకాపా నేతలు దుష్ప్రచారం

**● మానుకోకుంటే ప్రజలే ఛీ కొడతారు: నారాయణ**

**అమరావతిఆగస్టు 22ఆంధ్ర ప్రగతి:** అమరావతిపై వైకాపా నేతలు దుష్ప్రచారం మానుకోవాలని మంత్రి నారాయణ సూచించారు. లేకుంటే ప్రజలు ఛీత్కరించుకుంటారని అన్నారు. కొండవీటి వాగు వద్ద సమస్య ఏంటో తెలుసుకోకుండా దుష్ప్రచారం చేశారని మంత్రి నారాయణ మండిపడ్డారు. రాజధానిలో నీరుకొండ వద్ద కొండవీటి వాగును శుక్రవారం ఆయన పరిశీలించారు. వెస్ట్ బైపాస్ బ్రిడ్జి కింద వాగు.. ప్రవాహానికి 25 అడుగుల లోతులో ఉండాలని అయితే, పూర్తిగా మట్టితో నిండిపోవడంతో నీళ్లు వెనక్కి వచ్చాయని చెప్పారు. అధికారులు స్పందించి రోడ్డుకు గండికొట్టి నీటిని బయటకు పంపించారని చెప్పారు. నిజాలు తెలుసుకోకుండా పనిగట్టుకొని దుష్ప్రచారం చేయడం సరికాదు. అమరావతిలో ఎంత వరద వచ్చినా ఇబ్బంది లేకుండా నెదర్లాండ్స్ వాళ్లు డిజైన్ చేశారు. రాజధాని పనులు జరుగుతుండటంతో ఇలా జరిగింది. ఒక కంపెనీ వాళ్లు తమ ఆఫీసుకు వెళ్లేందుకు వాగుమీద రోడ్డు వేసేశారు. వర్షాలకు ముందు మట్టి తొలగించి ఉంటే సమస్య ఉండేది కాదు. రోడ్డుకు గండి పెట్టిన 24 గంటల్లోనే మొత్తం నీళ్లు వెళ్లిపోయాయి. అమరావతిని ఆపాలని చూస్తే ప్రజలే ఛీ కొడతారని నారాయణ అన్నారు.

# నక్సల్స్‌కు జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

యువతను కోయ కమాండోలు, సల్వా జుడుం పేరిట ప్రత్యేక పోలీసు అధికారులుగా నియమించడాన్ని సుప్రీంకోర్టు 2011లో రద్దు చేసింది. ఇది చట్టవ్యతిరేకం, రాజ్యాంగ విరుద్ధం అని నాడు సుప్రీంకోర్టు జడ్జిగా ఉన్న సుదర్శన్‌రెడ్డి తీర్పు చెప్పారు. వామపక్షాల ఒత్తిడితోనే కాంగ్రెస్ పార్టీ నక్సలిజాన్ని ప్రోత్సహించే వ్యక్తిని తమ అభ్యర్థిగా నిలబెట్టిందని షా ఆరోపించారు.

# సీపీఐ అగ్రనేత సురవరం కన్నుమూత

**హైదరాబాద్, ఆగస్టు 22ఆంధ్ర ప్రగతి:** సీపీఐ అగ్రనేత, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి (83) కన్నుమూశారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిశారు. సీపీఐ రాష్ట్ర మహాసభలు మూడు రోజులుగా హైదరాబాద్ శివారులోని జరుగుతుండగా, శుక్రవారం నూతన కమిటీ ఎన్నికతో సభలు ముగిశాయి. ఇంతలోనే సురవరం మరణ వార్త తెలియడంతో సీపీఐ నాయకులు, కార్యకర్తలు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. సురవరం మరణం విషయం తెలియగానే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు. మహబూబ్ నగర్ జిల్లాలోని కొండ్రావుపల్లి గ్రామంలో 1942 మార్చి 25లో జన్మించిన సురవరం.. 1998, 2004లో రెండుసార్లు నల్లగొండ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. సీపీఐ విద్యార్థి విభాగం ఏఐఎస్ఎఫ్ నుంచి మొదలైన ఆయన ప్రస్థానం సీపీఐ ప్రధాన కార్యదర్శి వరకు సాగింది.

# ఎరువుల కొరత లేకుండా చర్యలు

(మొదటి పేజీ తరువాయి)


చూడాలని సీఎం సూచించారు. ఎరువుల కొరత అనే సమస్య ఉన్నట్లు- ఎక్కడ నుంచి సమాచారం వచ్చినా...రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు. యూరియా సరఫరా విషయంలో రైతులు ఆందోళన చెందొద్దని వ్యవసాయ శాఖ భరోసా ఇస్తోంది. అవసరానికి మించి ఎరువులు అందుబాటు-లో ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు. గత ఖరీఫ్ సీజన్ కంటే ప్రస్తుత ఖరీఫ్ సీజన్లోనే ఎరువులను ఎక్కువగా సరఫరా చేశామని అధికారులు చెప్పారు. గతం కంటే ఇప్పుడు ఎరువులను ఎక్కువగా సరఫరా చేశామని వ్యవసాయ శాఖ అధికారులు వివరించారు. అలాగే రైతులు కూడా అవసరానికి తగ్గట్టే యూరియాను కొనుగోలు చేయాలని అధికారులు సూచిస్తున్నారు. రైతుల ఎరువుల అవసరాలను తీర్చేందుకు... సమయానికి, సమృద్ధిగా ఎరువులు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ పని చేస్తోందని వ్యవసాయ శాఖ స్పష్టం చేస్తోంది. క్షేత్రస్థాయిలో యూరియా, ఎరువుల కొరత లేకుండా ఉండేలా విజిలెన్స్ నిఘా పెట్టిందని చెప్పారు. అలాగే ధరలు పెరగకుండా చూస్తున్నామని అధికారులు చెబుతున్నారు. 2025 ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో ఎరువుల వినియోగం గణనీయంగా పెరిగింది. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ శాఖ ప్రణాళికలతో ఎరువుల సరఫరా చేపట్టింది. గత ఖరీఫ్ సీజన్‌లో మొత్తం 8,76,928 మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగించగా, ఈ సంవత్సరం అదే కాలానికి 10,96,239 మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగమయ్యాయి. అంటే, గత సంవత్సరం కంటే 2,19,311 మెట్రిక్ టన్నులు అధికంగా ఎరువులను రైతులు కొనుగోలు చేశారు. యూరియా వినియోగం 2024లో 3,74,290 మెట్రిక్ టన్నుల నుంచి ఈసారి 4,57,727 మెట్రిక్ టన్నులకు పెరిగింది. ఇది 83,436 మెట్రిక్ టన్నుల అధిక వినియోగాన్ని సూచిస్తోందని వ్యవసాయ శాఖ వెల్లడించింది. డీఏపీ వినియోగం 1,17,582 మెట్రిక్ టన్నుల నుంచి 1,37,884 మెట్రిక్ టన్నులకు పెరిగి 20,302 మెట్రిక్ టన్నుల పెరుగుదల కన్పిస్తోన్న విషయాన్ని అధికారులు వివరిస్తున్నారు. పొటాష్ వినియోగం 39,054 మెట్రిక్ టన్నుల నుంచి 54,276 మెట్రిక్ టన్నులకు పెరిగి 15,222 మెట్రిక్ టన్నుల మేర పెరిగిందని అధికారులు చెబుతున్నారు. ఇక కాంప్లెక్స్ ఎరువులు 2,83,866 మెట్రిక్ టన్నుల నుంచి 3,74,229 మెట్రిక్ టన్నులకు చేరి 90,363 మెట్రిక్ టన్నుల వినియోగం ఎక్కువైంది. సూపర్ ఫాస్పేట్ వినియోగం కూడా 62,136 మెట్రిక్ టన్నుల నుంచి 72,123 మెట్రిక్ టన్నులకు పెరిగి 9,987 మెట్రిక్ టన్నుల పెరుగుదల కనబరిచిందని అధికారులు చెప్పారు. యూరియా...ఎరువుల కొరత రాకుండా నెలవారీ సరఫరా ప్రణాళికలు అమలు చేసి, అవసరమైన సమయంలో అవసరమైన పరిమాణంలో ఎరువులు అందుబాటు-లోకి తీసుకువస్తున్నామని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. కొందరు రైతులు అవసరానికి మించి యూరియాను కొనుగోలు చేస్తున్నారని దీని వల్ల ఇబ్బందులు వస్తున్నాయని అధికారులు చెబుతున్నారు. ఖరీఫ్ సీజన్ కోసమే కాకుండా.. రబీ సీజన్ నిమిత్తమూ ఇప్పుడే ఎరువులను కొనుగోలు చేస్తున్నట్టు- తాము గుర్తించినట్టు- అధికారులు వివరిస్తున్నారు. అందుబాటులో ఉన్న ఎరువుల్లో ఇకపై 70 శాతం ఎరువులను మార్క్ ఫెడ్ కు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ఎరువుల సరఫరా విషయంలో నిత్యం ట్రాకింగ్ పెట్టేలా చూడాలని... బ్లాక్ మార్కెట్టుకు తరలించిన వారిపై కేసులు పెట్టాలని.. ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు.

# అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదు

**దీనిపై చట్టం తీసుకుని వస్తే వ్యతిరేకిస్తే ఎలా**

**బీహార్ పర్యటనలో ప్రధాని మోదీ వెల్లడి**

**పాట్నా,ఆగస్టు 22ఆంధ్ర ప్రగతి:** అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదని, దీనిని సమర్థించే నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారని ప్రధాని మోదీ అన్నారు. 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే ఒక ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నప్పుడు.. జైలు శిక్ష అనుభవించిన ఒక ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి తమ స్థానం నుంచి దిగిపోకుండా ఎలా ఉంటారని మోదీ ప్రశ్నించారు. తప్పు చేస్తే సీఎం, ప్రధానినైనా తొలగించే బిల్లును విపక్షాలు వ్యతిరేకిస్తుండటంపై ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఉంటే జైల్లో.. లేకపోతే బెయిల్‌పై ఉన్నారని ఎద్దేవా చేశారు. అందుకే అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ప్రవేశపెడుతున్న బిల్లును వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. బిహార్‌లోని గయాజీలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. కొంతకాలం క్రితం కొందరు నేతలు జైళ్ల నుంచి ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఆదేశాలు ఇవ్వడం మనం చూశాం. అవినీతికి పాల్పడే నేతలే పరిపాలన చేస్తే.. ఇక దేశంలో అవినీతిని ఎలా తొలగించగలుగుతాం అని మోదీ ప్రశ్నించారు. ఇకపై క్రిమినల్ నేతలకు అటువంటి అవకాశం ఇవ్వబోమని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువస్తున్న చట్టానికి ఎవరూ అతీతులు కారని.. ప్రధాని కూడా దీని పరిధిలోకి వస్తారని పేర్కొన్నారు.



తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ-పరిశీలనకు పంపారు. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్ర మంత్రిని, రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రిని, రాష్ట్ర మంత్రిని పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు అనుమతిస్తుంది. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

# స్మార్ట్ కార్డుతో రేషన్ పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

పండుగ వాతావరణ ంలో స్మార్ట్ కార్డుల పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి పండుగ వాతావరణంలో కార్డుల పంపిణీ ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. 1.45 కోట్ల కుటు-ంబాలకు స్మార్ట్ రైస్ కార్డులను ఉచితంగా ఇంటింటికీ వెళ్లి అందజేస్తామని తెలిపారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 6.70లక్షల కార్డుదారులకీ స్మార్ట్ కార్డులు ఇస్తామని వెల్లడించారు. క్యూఆర్ కోడ్‌తో సహా ... పలు సాంకేతిక అంశాలతో స్మార్ట్ కార్డులు తయారు చేశామని పేర్కొన్నారు. మండలాల వారీగా స్మార్ట్ కార్డుల పంపిణీ పూర్తైందని చెప్పుకొచ్చారు. స్మార్ట్ రైస్ కార్డుతో స్వైప్ చేసి సరుకులు పొందవచ్చని సూచించారు. సరుకుల పంపిణీ సమాచారాన్ని ఎప్పటి కప్పుడు కేంద్ర సర్వర్‌కు చేరవేస్తుందని వివరించారు. ప్రస్తుతం వృద్ధులు, వికలాంగులకు 16.70లక్షల మందికి సరుకులను డోర్ డెలివరీ చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. పర్యవేక్షణలో లోపం లేకుండా పకడ్బందీగా కార్డులు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. ఏపీ వారు ఎక్కడినుంచైనా రేషన్ తీసుకోవచ్చని సూచించారు. స్మార్ట్ కార్డుల రాకతో డీలర్ల అక్రమాలకు చెక్ పడుతుందని చెప్పుకొచ్చారు. స్మార్ట్ కార్డులతో పీడీఎస్ బియ్యం పక్కదారి పట్టకుండా సమర్థవంతంగా పర్యవేక్షణ జరుగుతుందని వెల్లడించారు. మార్కెట్ ధరలు పెరిగినప్పుడు తప్పకుండా పౌర సరఫరాల ద్వారా అదనపు సరుకులు పంపిణీ చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.ఈనెల 25 నుంచి రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ ప్రారంభించనున్నట్లు- నాదెండ్ల మనోహర్ తెలిపారు. తొలిరోజు 9 జిల్లాల్లో పంపిణీ చేస్తామన్నారు. సెప్టెంబర్ 15 వరకు మొత్తం 4 విడతల్లో పండుగ వాతావరణంలో స్మార్ట్ కార్డులను అందిస్తామని వివరించారు. 25న శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్, కృష్ణా, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తాం. ఆ తర్వాత ఈనెల 30, వచ్చే నెల 6, 15వ తేదీల్లో విడతల వారీగా మిగిలిన జిల్లాల్లో అందిస్తాం. ప్రజాప్రతినిధులతో గ్రామాల్లో సమావేశాలు నిర్వహిస్తాం. 1.45 కోట్ల కుటుంబాలకు మహిళల పేరిట తయారు చేసిన స్మార్ట్ రైస్ కార్డుదారులకు ఉచితంగా ఇంటింటికీ వెళ్లి అందజేస్తాం. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 6.70లక్షల మందితో పాటు- చిరునామా మార్పు చేసుకున్నవారికీ ఇస్తాం. రాష్ట్రంలో ఇతర జిల్లాలకు వలస వెళ్లినవారు.. పనులపై ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు ఎక్కడి నుంచైనా రేషన్ తీసుకోవచ్చు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే కుటుంబ వివరాలు సహా సరుకుల సమాచారాన్ని క్షణాల్లో తెలుసుకోవచ్చని మనోహర్ తెలిపారు.

# పార్టీ బలోపేతంపై చంద్రబాబు ఫోకస్...

## 25 పార్లమెంటు నియోజకవర్గాలకు పరిశీలకులు

**ఆగస్టు 22ఆంధ్ర ప్రగతి:**

ఏపీ అధికార పక్షం టీడీపీ ఇప్పుడు పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసే ప్రక్రియను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 25 పార్లమెంటు నియోజకవర్గాల్లో పార్టీ కమిటీల ఏర్పాటును పర్యవేక్షించేందుకు పరిశీలకులను నియమిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ ఈ నియామకాలను ఖరారు చేశారు.ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికి ముగ్గురు సీనియర్ నేతలతో కూడిన బృందాన్ని పరిశీలకులుగా నియమించారు. అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, దేవినేని ఉమామహేశ్వరరావు, ఆనం రామనారాయణరెడ్డి, కొల్లు రవీంద్ర, పత్తిపాటి పుల్లారావు వంటి ప్రముఖ నేతలకు ఈ బాధ్యతలు అప్పగించారు. ఈ పరిశీలకులు తమకు కేటాయించిన నియోజకవర్గాల్లో సర్వసభ్య సమావేశాలు నిర్వహించి, పార్టీ కమిటీల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను స్వీకరించి, సమన్వయం చేస్తారు.ఈ సమావేశాలను మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

అనకాపల్లి, నర్సాపురం, ఏలూరు, మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గాల్లో సమావేశాలు జరుగుతాయి.ఆగస్టు 25: అరకు, కాకినాడ, అమలాపురం, బాపట్ల, రాజంపేట, చిత్తూరు, కడప, హిందూపురం నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వహిస్తారు.

**పార్లమెంట్ వారీగా సర్వసభ్య కమిటీ వివరాలు ఈ విధంగా ఉన్నాయి:**

1. అరకు (%యా) -% బందెలం అశోక్, బడేటి రాధాకృష్ణ, కొండపల్లి శ్రీనివాస్
2. శ్రీకాకుళం %-% వంగలపూడి అనిత, నజీర్ అహ్మద్, కర్రోతు బంగార్రాజు
3. విజయనగరం - మహ్మద్ అహ్మద్ షరీఫ్, పీజీవీఆర్ నాయుడు (గన్నా బాబు), వాసంసెట్టి సుభాష్
4. విశాఖపట్నం %-% నిమ్మల రామానాయుడు, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, కుడిపూడి సత్తిబాబు
5. అనకాపల్లి %-% ఏలూరి సాంబశివరావు, పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి, దేగల ప్రభాకర్
6. కాకినాడ %-% కింజరాపు అచ్చెన్నాయుడు, అరిమిల్లి రాధాకృష్ణ, ప్రణవ్ గోపాల్
7. అమలాపురం %-% కొల్లు రవీంద్ర, జి.వి. అంజనేయులు, గొట్టిముక్కల రఘురామరాజు
8. రాజమండ్రి %-% పత్తిపాటి పుల్లారావు, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, కొలుసు పార్థసారథి
9. నర్సాపురం %-% పొంగూరు నారాయణ, నూకసాని బాలాజీ, అనిమిని రవినాయుడు
10. ఏలూరు %-% గొట్టిపాటి రవి, బుద్దా నాగ జగదీష్, ఎం.ఎస్. రాజు
11. మచిలీపట్నం %-% కాల్వ శ్రీనివాసులు, దామచర్ల సత్యనారాయణ, పీలా గోవింద సత్యనారాయణ
12. విజయవాడ %-% పయ్యావుల కేశవ్, బి.టి. నాయుడు, పొలం రెడ్డి దినేష్ రెడ్డి
13. గుంటూరు %-% ఎన్ఎమ్‌డీ ఫరూక్, మద్దిపాటి వెంకట్రాజు, కిమిడి నాగార్జున
14. నరసరావుపేట %-% జ్యోతుల నెహ్రూ, కొనకళ్ళ నారాయణ, మందలపు రవి
15. బాపట్ల %-% పంచుమర్తి అనురాధ, వీరంకి వెంకటగురుమూర్తి, మన్నే సుబ్బారెడ్డి
16. ఒంగోలు %-% గుమ్మిడి సంధ్యారాణి, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కనపర్తి శ్రీనివాస్
17. నెల్లూరు %-% ఆనగాని సత్య ప్రసాద్, పులివర్తి వెంకట మణిప్రసాద్, డూండి రాకేష్
18. తిరుపతి %-% మంతెన రామరాజు, ఎస్. సవిత, బుచ్చి రామ్ ప్రసాద్
19. రాజంపేట %-% ఆనంరామనారాయణరెడ్డి, గన్ని వీరాంజనేయులు, వై. నాగేశ్వరరావు యాదవ్
20. చిత్తూరు %-% బి.సి. జనార్ధనరెడ్డి, ఆలపాటి రాజేంద్రప్రసాద్, పిల్లి మణిక్యాలరావు
21. నంద్యాల %-% సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోవెలమూడి నాని, పూల నాగరాజు
22. కర్నూలు %-% నక్కా ఆనందబాబు, బి.కె. పార్థసారథి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
23. కడప %-% బీదా రవిచంద్ర, బి.వి. జయనాగేశ్వరరెడ్డి, నాదెండ్ల బ్రహ్మంచౌదరి
24. అనంతపురం %-% ఎన్. అమర్నాథ్ రెడ్డి, డా. డోలా బాల వీరాంజనేయస్వామి, మద్దిపట్ల సూర్యప్రకాశ్
25. హిందూపురం %-% దేవినేని ఉమామహేశ్వరరావు, టి.జి. భారత్, మారెడ్డి శ్రీనివాసరెడ్డి

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం 22 ఆగస్టు 2025

# రైతులకు యూరియా కొరత రాకుండా ప్రత్యేక చర్యలు.

**ఏ సీజన్ కు సంబంధించి ఆ సీజన్ కు ఎరువులు సరఫరా. -యూరియా కొరతపై రైతులు ఆందోళన చెందొద్దు.**

**ఎరువులు బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే కఠిన చర్యలు. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 22:** రైతులకు యూరియా కొరత రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. శుక్రవారం అమరావతి సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో రైతులకు యూరియా సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నంద్యాల కలెక్టరేట్లోని విసి హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ సి. .విష్ణు చరణ్, మార్క్ఫెడ్, వ్యవసాయ శాఖ అధికారులు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ...రైతులు యూరియా సరఫరా విషయంలో ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదనిఅవసరానికి మించి ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. గత ఖరీఫ్ సీజన్



కంటే ప్రస్తుత ఖరీఫ్ సీజన్లోనే ఎరువులను ఎక్కువగా సరఫరా చేశామని రైతులు అవసరం మేరకు యూరియా వాడాలన్నారు. గత సంవత్సరం రైతులకు యూరియా ఎంత అవసరమో ఈ ఏడాది అంతకుమించి యూరియా రైతులకు సరఫరా చేయడం జరిగిందన్నారు. రైతులు రబి సీజన్ కు యూరియా రాదేమో అనే ఒక అపోహతో అవసరానికి మించి యూరియా తీసుకుపోతున్నారని రైతులు అలాంటి అపోహలు పడరాదని ఏ సీజన్ కు సంబంధించిన యూరియా ఆ సీజన్ కు తప్పకుండా సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు.

క్షేత్రస్థాయిలో యూరియా, ఎరువుల కొరత లేకుండా ఉండేలా విజిలెన్స్ అధికారులు నిఘా పెట్టాలన్నారు. 2025 ఖరీఫ్ సీజన్లో ఎరువుల వినియోగం గణనీయంగా పెరిగిందని రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ శాఖ ప్రణాళికలతో ఎరువుల సరఫరా చేయడం జరుగుతుందన్నారు.

రైతులకు మరింత భరోసా కల్పించేలా మార్క్ ఫెడ్ కు 50 నుంచి 70% ఎరువుల కేటాయింపులను పెంచడం జరిగిందన్నారు.

ఎరువులు బ్లాక్ మార్కెట్ కు తరలించినా కృత్రిమ కొరత సృష్టించినా, కఠిన చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ అధికారులకు సూచించారు.

## నంద్యాల జిల్లాలో శాంతియుత వాతావరణంలో..

# గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి.

**మట్టి విగ్రహాలపై ప్రజలకు అవగాహన కల్పించండి. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు, 22:** గణేష్ ఉత్సవాలను పటిష్టంగా నిర్వహించడంతో పాటు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలను జరగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు, గణేష్ కమిటీ సభ్యులను జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో గణపతి ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాతో కలిసి సంబంధిత అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... గణేష్ ఉత్సవాలల్లో భాగంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమన్వయం చేసుకుంటూ విజయవంతంగా నిర్వహించాలి. నంద్యాల చిన్నచెరువులో నిమర్జనం కార్యక్రమం నిర్వహించనున్నందున అక్కడ 5 నిమర్జన పాయింట్స్ ఏర్పాటు చేయడంతో పాటు బండ్ పటిష్ఠంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జన సమయంలో ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని మత్స్య శాఖ అధికారిని, విగ్రహాలు ఏర్పాటు చేసే చోట సరిపడా లైటింగ్ ఉండేలా చూడాలని విద్యుత్ శాఖ వారిని, రహదారుల్లో పాట్ హెూల్స్ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బీ అధికారులను, నిమజ్జన



పరిసర ప్రాంతాల్లో శానిటేషన్ పకడ్బందీగా నిర్వహించాలని మున్సిపల్ కమీషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారులను, అదే విధంగా నిమజ్జన సమయంలో ఆర్టీసీ బస్సులను నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ వారిని, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అధిక వర్షాల కారణంగా నీటి ప్రవాహం అధికంగా ఉన్నందున నీటి ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకొని అందుకు తగు చర్యలు తీసుకోవాలని కెసి కెనాల్ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ....గణేష్ ఉత్సవ నిర్వాహకులు విగ్రహా ఏర్పాటుకు గాను గణేష్ ఉత్సవ్.నెట్ లో నమోదు



చేసుకోవడం ద్వారా సింగిల్ విండో అనుమతులు ఇవ్వడం జరుగుతోందన్నారు. పెద్ద డిజెల ద్వారా ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. జెసిబి, క్రేన్స్ సరిపడా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుణ్ణి పూజిద్దాం-పరివర్యాణాన్ని రక్షిదాం అనే జ్యూట్ బ్యాగ్స్ ను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆవిష్కరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, నంద్యాల ఏఎస్పీ మంద జవాలి అల్ఫోన్స్, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి, జిల్లా అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నార్కోటిక్ డ్రగ్స్, యాంటీబయోటిక్స్

# వినియోగం పై అవగాహన సదస్సు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 22:** నంద్యాల పట్టణ కేంద్రంలోని తేజస్విని హెూటల్ కాన్ఫరెన్స్ హాల్ నందు నంద్యాల డ్రగ్ ఇన్స్పెక్టర్ హనుమన్న ఆధ్వర్యంలో నార్కోటిక్ డ్రగ్స్ మరియు యాంటీబయోటిక్స్ వినియోగం పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల అడిషనల్ ఎస్పీ ఏన్.యుగంధర్ బాబు పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సు నందు నంద్యాల జిల్లాలోని అన్నీ మెడికల్ ఏజెన్సీ యజమానులు,కెమిస్ట్ మరియు డ్రగ్గిస్ట్ లు మరియు మెడికల్ షాప్ యజమానులు హాజరు కావడం జరిగింది. ఈ అవగాహన సదస్సు నందు నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ మెడికల్ షాప్ యజమానులు డాక్టర్ ప్రిస్కిప్షన్ లేకుండా పేషెంట్లకు ఎలాంటి ఎన్ ఆర్ ఎక్స్ మందులు ఇవ్వరాదని తెలిపినారు. యువతకు మత్తును ఇచ్చే మందులు ఇవ్వరాదని అలా అడిగిన వారి వివరములు పోలీసులకు సమాచారం ఇవ్వాలని వీటిపై ఈగల్ టీమ్ మరియు పోలీసు వారు ఎప్పటికప్పుడు నిఘా వుంచి గమనిస్తూ వుంటుంది. ఈగల్ ఐ జి పి ఆకే.రవి కృష్ణ , ఆధ్వర్యంలో ఈగల్ టీం మొదలు పెట్టిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 100 టీమ్ లతో "ఆపరేషన్ గరుడ" అనే పేరుతో మెడికల్ షాప్ ల పైన రైడ్ చేసినారు. అందులో బాగంగా నంద్యాల జిల్లాలోని సుమారు 10 మెడికల్ షాప్ పైన రైడ్ చేసి కొన్ని రకాల ఎన్ ఆర్ ఎక్స్ మందుల అమ్మకం పైన, హెచ్1 రెజిస్టర్, ఓటిసి సేల్స్ మరిన్ని వెయిలేషన్స్ పైన కేసులు నమోదు చేసినారని




ముందు రోజుల్లో కూడా ఆపరేషన్ గరుడ 2.0 వుంటుందని అప్పటిలోగా మెడికల్ షాప్ యజమానులు అందరూ కూడా వ్యాపార దృష్ట్యా కాకుండా సమాజం పైన భాధ్యత గా ఉండి గరుడ 2.0 రైడ్ లో నంద్యాల జిల్లాలో ఒక్క కేసు కూడా నందు కాకుండా చేసి నంద్యాల జిల్లాకు మంచి పేరు తేవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏన్. యుగంధర్ బాబుతో పాటు నంద్యాల జిల్లా వైద్యశాఖ అధికారి డా. వెంకట రమణ , నంద్యాల డ్రగ్ ఇన్స్పెక్టర్ శ్రీ హనుమన్న, కర్నూలు డ్రగ్స్ ఏడి శ్రీమతి రమాదేవి, కర్నూల్ డ్రగ్ ఇన్స్పెక్టర్ జయరాముడు, నంద్యాల జిల్లా కెమిస్ట్ మరియు డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దామోదర్ రెడ్డి, ఈగల్ టీమ్ వారు మరియు నంద్యాల జిల్లాలోని అన్నీ మెడికల్ ఏజెన్సీ యజమానులు,కెమిస్ట్ మరియు డ్రగ్గిస్ట్ లు మరియు మెడికల్ షాప్ యజమానులు పాల్గొన్నారు.





# ఆళ్ళగడ్డ లో ఘనంగా మెగాస్టార్ చిరంజీవి గారి 70 వ జన్మదిన వేడుకలు.



**ఆంధ్ర ప్రగతి ఆళ్ళగడ్డ ఆగస్టు 22:** పద్మవిభూషణ్, మెగాస్టార్ కొణిదెల చిరంజీవి జన్మదిన వేడుకలను ఆళ్ళగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయం నందు ఆళ్ళగడ్డ నియోజకవర్గ చిరంజీవి యువత అధ్యక్షులు రాచంశెట్టి చిన్న పెద్దయ్య, ఆళ్లగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య మరియు మెగా అభిమానులు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి చిరంజీవి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చిన్న పెద్దయ్య, మైలేరి మల్లయ్య మీడియాతో మాట్లాడుతూ తెలుగు చిత్ర పరిశ్రమలో అపూర్వ నటుడుగా వెలుగొందుతూ బ్లడ్ బ్యాంకు, ఐ బ్యాంకు స్థాపించి ప్రజలకు సేవలందించిన మహానటుడు, రాజకీయ రంగంలోనూ సమాజానికి మార్గదర్శకతతో ఎల్లప్పుడూ ప్రేరణగా ఉంటూ, తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన వ్యక్తి చిరంజీవి గారు అనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు వెంకటసుబ్బయ్య, బావికాడికి గుర్రప్ప, చైతన్య, నరేంద్ర గౌడ్, శ్రీరాములు, నయమత్ ఖాన్, జగదీష్, నీరుకట్టు రామయ్య, బాలయ్య, దేవ శీను, తదితరులు పాల్గొన్నారు.

# స్వమిత్వ సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి.

**జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్.**

**ఆంధ్ర ప్రగతి పాణ్యం, ఆగస్టు 22:** జిల్లాలో జరుగుతున్న స్వమిత్వ సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ పాణ్యం మండలం, భూపనపాడు గ్రామంలో జరుగుతున్న స్వమిత్వ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ మాట్లాడుతూ.... రాష్ట్ర



ప్రభుత్వం స్వమిత్వ సర్వే కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ఈ సర్వే కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి ఈనెల 31వ తేదీ లోపల పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, పంచాయతీ సెక్రటరీలు బృందాలుగా ఏర్పడి సర్వే చేపట్టడం జరుగుతుందన్నారు. మన జిల్లాలో ఆగస్టు 1వ తేదీ నుంచి సర్వే జరుగుతోందని నంద్యాల జిల్లాలో 188 గ్రామాలలో స్వమిత్వ సర్వే చేపట్టడం జరుగుతుందన్నారు. ఇంకా సర్వే టీమ్స్ పెంచి ఆగస్టు 31వ తేదీ లోపల సర్వే పూర్తి చేయాలన్నారు. స్వమిత్వ సర్వే వల్ల ఎటువంటి ఎన్ క్రోచ్ మెంట్ సమస్యలు ఉండవని, ఎవరి ఆస్తి వారికే చెల్లెందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందన్నారు. సర్వే పూర్తి అయిన తర్వాత ప్రతి ఒక్కరికి ప్రాపర్టీ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ స్వమిత్వ సర్వే కార్యక్రమం పూర్తయ్యేందుకు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సర్వే మ్యాప్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి లలితా బాయి, ఎంపీడీవో, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు శక్తి యాప్ రక్షణ కవచం.

**నంద్యాల శక్తి టీం.**



**ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 22:** మహిళలు, బాలికల భద్రతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తి యాప్, ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని నంద్యాల శక్తి టీం హెడ్ కానిస్టేబుళ్లు, ప్రసాద్, రఫీ, వెంకటేశ్వర్లు, మహిళా పోలీస్ స్నేహలత పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థినిలకు నంద్యాల ఏఎస్పీ మందా జావలి ఆల్ఫోన్స్ ఆదేశాల మేరకు శక్తియాప్, 100, 110,1930, రోడ్డు భద్రత నియమాలు, వన్ స్టాప్ సెంటర్, మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలు, బాల్య వివాహాల పై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ..ప్రతి ఒక్క మహిళ, గృహిణులు విద్యార్థులు, బాలికలు వారి యొక్క మొబైల్లో శక్తి యాప్ను డౌన్లోడ్ చేసుకుని ఆపద సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం, సహకారం పొందాలని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న మహిళలు ఎవరైనా ఎస్ఓఎస్ బటన్ ప్రెస్ చేస్తే వారు ఉన్న ప్రాంతం వివరాలు దగ్గర్లో ఉన్న పోలీసుస్టేషన్కు, డయల్ 112 నెంబర్కు చేరుతుందని వెంటనే పోలీసులు అప్రమత్తమై సంఘటన స్థలానికి చేరుకొని వారికి రక్షణ కల్పించే విధంగా చర్యలు చేపట్టడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు మధుసూదన్,పార్వతమ్మ, హారిక, సువర్ణ పాల్గొన్నారు.

# శ్రీ కొత్తూరు సుబ్బరాయునిలో చివరి శ్రావణ శుక్రవారం ప్రత్యేక పూజలు..!

**-ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.**

**ఆంధ్ర ప్రగతి ఎస్.కొత్తూరు. ఆగస్టు 22:** పాణ్యం మండలంలోని కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో శ్రావణ మాసం ఆఖరు శుక్రవారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల నారాయణ శర్మ, కంపమల్ల



సురేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రాతఃకాల పూజలు, గందం అభిషేక పూజలు, రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం మధ్యాహ్నకాల మహా నివేదన సమయంలో స్వామివారికి సర్ప సూక్తంతో సుగంధ ద్రవ్యాలతో, పంచామృత అభిషేకం, మహా రుద్రాభిషేకం, మహా నైవేద్యం, మహా మంగళహారతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్చకులు క్రిష్ణయ్య స్వామి, శివ స్వామి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## దివ్యాంగులను సామాజిక సంక్షేమాభివృద్ధి ఫలాలకు అర్హులను చేయండి.!

### -రాష్ట్ర డిఈఎఫ్ అధ్యక్షులు బి సి నాగరాజు.

**ఆంధ్ర ప్రగతి కర్నూలు ఆగస్టు 22:** శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లో రాష్ట్ర "దివ్యాంగుల సాధికారత ఫోరం "(డిఈఎఫ్) అధ్యక్షులు బి సి నాగరాజు, ఉపాధ్యక్షులు కమతం వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి ఎం. శివశంకర్ లు జిల్లా కలెక్టర్ ని, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడిని కలిసి "వినతిపత్రం" (మోమొరాండం) అందజేసిన అనంతరం పత్రికా ముఖంగా మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో దివ్యాంగుల సంక్షేమ పెన్షన్లకు సంబంధించి తీసుకున్న ప్రభుత్వ నిర్ణయంపై అలాగే దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టులు, కార్పొరేషన్ రుణాలు, ఇంటి పట్టాలు, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు రంగసంస్థల్లో 2016-వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం 5% అమలు గూర్చి పలు అంశాలపై సంబంధిత జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా కి, దివ్యాంగుల ప్రభుత్వ సంక్షేమ శాఖ ఏడి రూయిాస్ ఫాతీమ మేడం కి "వినతిపత్రం" (మోమొరాండం) సమర్పించడం జరిగిందని దీనికి సంబంధించిన ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లుతున్నట్లు ఈ మీ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఈఎఫ్ కార్యవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## రామకృష్ణ డిగ్రీ కళాశాల నందు సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు

### సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ వంశీధర్ .

**ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ ఆగస్టు 22:** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణ కేంద్రంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల నందు విద్యార్థులకు సైబర్ నేరాల గురించి అవగాహనకార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ వంశీధర్ మాట్లాడుతూ ప్రస్తుతం టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న సందర్భంగా సైబర్ నేరాల పట్ల విద్యార్థులు పూర్తిగా అవగాహన కలిగి ఉండడంతో పాటు మీ తల్లిదండ్రులు, మీ స్నేహితులు బంధువులు సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోకుండా అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం సమాజంలో ప్రజలు స్వీయ నియంత్రణ కోల్పోయి సైబర్ నేరగాళ్ల వలలో పడి మోసపోతున్నారు. తక్కువ ఇన్వెస్ట్మెంట్ తో ఎక్కువ డబ్బులు వస్తాయని, సులువుగా డబ్బులు




సంపాదించాలని అత్యాశకు పోయి, సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకుని డబ్బులు పోగొట్టుకుంటున్నారు. తెలియని వ్యక్తులతో సోషల్ మీడియా ప్లాట్ఫారం నందు అనగా వాట్సాప్, ఫేస్బుక్, ఇంస్టాగ్రాము లో చాటింగ్ చేయవద్దు. మోసపూరిత %ఘ్రాఖ% ఫైల్, ఈ మెయిల్స్,ఇతర యాప్లు, లింకులు మొదలగు వాటి ద్వారా హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నారని తెలియజేశారు. విద్యార్థులు అనవసర లింక్‌లను, అప్లికేషను లను క్లిక్ చేయడంతో కలిగే అనర్థాలు






గురించి వివరించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే 1930 ట్రోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలని లేదా **www.cybercrime.gov.in** వెబ్ సైట్లో నమోదు చేసుకోవాలన్నారు.

## నా రాజకీయ ఎదుగుదల ఓర్వలేకే ఆ ముగ్గురు పనికట్టుకుని ఆరోపణలు చేస్తున్నారు.

### తెలుగుదేశం పార్టీ 36 వార్డ్ ఇంచార్జ్ మారుతి ప్రసాద్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్ట్ 22:** నంద్యాల టిడిపి 36వ వార్డు ఇంచార్జ్ మారుతి ప్రసాద్ మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నిన్నటి దినమున నంద్యాల ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ దేరంగుల చంద్రశేఖర్ నాపై చేస్తున్న ఆరోపణలన్ని నిరాధారం...నా రాజకీయ ఎదుగుదల ఓర్చలేక నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు.. 36వ టిడిపి ఇన్చార్జ్ మారుతి ప్రసాద్ మీడియా ముఖంగా తెలిపారు అలాగే తనపై వస్తున్న ఆరోపణలను నిరాధారమని, తన రాజకీయ ఎదుగుదల ఓర్చలేక ఇలాంటి కుట్రలు మీడియా ముందు చెప్పుకొచ్చాడు తనపై వచ్చిన భూకబ్జాలకి సమాధానంగా ప్రత్యర్థి చూపించిన సర్వే నెంబర్ గల స్థలం యజమానిని పిలుచుకొని వచ్చి మీడియా ముందు హాజరు పరచడం జరిగింది. సదరు స్థలం యజమానిని హాజరు పరచగా నా స్థలం ఎవరు కబ్జా చేయలేదని,మారుతి ప్రసాద్ కి నా స్థలానికి ఎటువంటి సంబంధం లేదని మీడియా ముందు చెప్పుకొచ్చాడుఅలాగే నామీద తప్పుడు ప్రచారం చేసిన ముగ్గురి మీద ఇప్పటికే చాలా చీటింగ్ కేసులు ఉన్నాయని పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ కూడా బుక్ అయిందని, తనపై చేసిన తప్పుడు ఆరోపణలపై



కూడా టూ టౌన్ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేశానని మీడియా ముందు మారుతి ప్రసాద్ పేర్కొన్నారు. అలాగే ఈ ముగ్గురి ఘరానా మోసాలు అంతా ఇంతా కాదండోయ్ 36 వ వార్డు లో నివాసం ఉంటున్న రజక కులానికి సంబంధించిన నల్లగట్ల రాజు, పుల్లయ్య దగ్గర చికెన్ వేస్ట్ కాంట్రాక్ట్ ఇప్పిస్తామని చెప్పి వాళ్ళను చీట్ చేసి 1,60,000 తీసుకొని డబ్బులు తీసుకున్నారు. వైస్సార్ నగర్ కాలనీ లోని మార్కాపురం సంబందించిన ప్లాట్ లను కబ్జా చేసి వాటిని దొంగ పట్టలుగా పుట్టించి నలుగురు వ్యక్తులకు తాకట్టు పెట్టి డబ్బులు ఇప్పించుకొని ఇప్పుడు డబ్బులు ఇవ్వమని అడిగితే వాళ్ళను బెదిరించుకుంటూ తిరుగుతున్నారు ముగ్గురు చ చీటర్స్ ముగ్గురిలో ఒకరైన మహానుభావుడు వడ్డే చంద్రశేఖర్ అనే వ్యక్తి క్రియేటివ్ సొసైటీ అనే సంస్థ పెట్టి స్కూల్ పిల్లల నుంచి కాలేజీ విద్యార్థుల వరకు డబ్బులు వాసులు చేసి జల్సాలు చేసేవాడు. అతని గురించి అందరికి తెలిసే సరికి సంస్థ ను మూసేసాడు. ఇవి ఈ ముగ్గురి చరిత్ర వీరి ముగ్గురి వల్ల ఎంతో మంది బాధితులు ఆర్థికంగా నష్టపోయారు ఇంకా దేవుడికే తెలియాలి ఇది నంద్యాల ఉన్న ప్రముఖులకు రాజకీయ నాయకులకు 36వ వార్డు ప్రజలకు అందరికీ తెలిసిన విషయమే అని పేర్కొన్నారుఅలాగే నేను నంద్యాల పట్టణంలో 36వ వార్డులో మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ఆదేశాల మేరకు మా యువ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ నాయకత్వంలో చక్కగా 36 వార్డులో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ మేము ముందుకు సాగుతున్నామని అది ఓర్వలేకనే ఇలా దృష్టి ప్రచారాలకు పాల్పడుతున్నారని నేను పార్టీ కూడా ఈ విషయాన్ని తెలియజేశానని అన్ని కూడా వాళ్లు కూడా పరిశీలిస్తున్నారని నా వార్డు ప్రజల మీద నాకు నమ్మకం ఉందని మీరు ఎన్ని నాపై నిరాదారణ ఆరోపణలు చేసిన ఎటువంటి ప్రయోజనం లేదని ఇప్పటికైనా ఇటువంటి నీచమైన పనులు మానుకొని సమాజంలో చక్కగా బతుకుతూ బాగుంటుందని హెచ్చరిస్తున్నట్లు తెలిపారు.

## శ్రీశైలం ఎమ్మెల్యే పైన వచ్చిన ఆరోపణలను తీవ్రంగా ఖండించిన గిరిజన సంఘాల నేతలు.




**ఆంధ్ర ప్రగతి వెలుగోడు ఆగస్టు 22:** సొంత వసూళ్ళకోసం- గిరిజన సంఘాలు పేరుతో హేయమైన చర్యలు పాల్పడుతున్న నాయకులు. కుట్రలకు హేయమైన చర్యలకు వేదికగా గిరిజన సంఘాల పేరు వాడుకుంటున్నారు. ఎవరికి ఏ హక్కుల రక్షణఇవ్వనివి నాయకులు స్వార్థం కోసం పేరుకే సంఘాలు ఏర్పాటు, ఉమ్మడి కర్నూలు జిల్లాలో గిరిజనులపై అనేక అఘాత్యాలకి పాల్పడుతున్నా స్పందించని నాయకులు, గత ప్రభుత్వంలో అనేక అఘాత్యాలు జరిగిన, ప్రాణాలు పోయినా ఎక్కడ కనిపించని నాయకులు,శ్రీశైలంలో నియోజకవర్గంలో గిరిజనుల స్థితి గతుల అభివృద్ధికి ఎమ్మెల్యే బుడ్డరాజన్న నిత్యం అందుబాటులో ఉంటున్నాడు. కానీ కొందరు మాత్రం ఎన్నో కుట్రలతో తమ వర్గాల మీద పట్టు కోల్పోతున్నామని తట్టుకోలేక గిరిజనసంఘాల ముసుగులో వారి రాజకీయ లబ్ధికోసం మాత్రమే నడుపుతున్న సొంత సంఘాల పేరుతో భయం కరమైన, క్రూరపూరిత హేయమైన కుట్రలకు పాల్పడుతున్నారని జిల్లా స్థాయి నియోజకవర్గ గిరిజన నేతలు వాపోతున్నారని తీవ్రంగా ఖండిచిన జిల్లా స్థాయి గిరిజనుల ముఖ్య నేత స్వామి నాయక్ తెలిపారు . శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డారాజశేఖర్ రెడ్డి పైన వచ్చే ఆరోపణలను,అసత్యపు ప్రచారాలు అడ్డు పెట్టుకుని పబ్బం గడుపుకునే వారిపైన తక్షణమే తగిన చర్యలు ప్రభుత్వంతీసుకోవాలని నియోజకవర్గ ప్రజలు,గిరిజనులుకోరుకుంటున్నారు.

## ఎమ్మెల్యే బుడ్డా దాడులు, దౌర్జన్యాలపై తీవ్రస్థాయిలో మండి పడ్డ మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 22:** రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం రేపిన కూటమి ప్రభుత్వ శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అటవీ శాఖ అధికారులపై చేసిన దాడులు, దౌర్జన్యాలు హాట్ టాపిక్ గా మారాయి. చట్టానికి ఎవ్వరు చుట్టం కాదని ఎంతటి వారైనా తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యే అయినా క్షమించే ప్రసక్తేలేదని, చట్టం ప్రకారం కేసులను నమోదు చేస్తామని సాక్షాత్తు సీఎం చంద్రబాబు, డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ చెప్పిన మాటలు బూటకం అని మరోసారి రుజువయ్యింది. గిరిజన సామాజికి వర్గానికి చెందిన అటవీ అధికారులు రాములు నాయక్, గురవయ్యలను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తప్పత్రాగి వారిని రాత్రి 10 గంటల నుండి 2గంటల వరకు అటవీశాఖకు చెందిన వారి వాహనంలో తిప్పుతూ వారిని కొడుతూ దుర్భాషలాడుతూ హించడం ఎంతో దుర్మార్థమైన చర్యలని ఇటువంటి ఎమ్మెల్యేపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను నమోదు చేయాలని వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యేలు శిల్పా చక్రపాణిరెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, కాటసాని రామిరెడ్డి, మాజీ ఎంపీ పోచాబ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష శ్రీశైలం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి శిల్పా భువనేశ్వర రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు నంద్యాల పట్టణం పద్మావతినగర్ లోని శ్రీశైలం నియోజకవర్గ వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి దౌర్జన్యాలు, ఆగడాలపై వైఎస్సార్సీపీ నేతలు తీవ్రంగా మండిపడ్డారు. అనంతరం జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాను కలిసి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని మరోసారి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని వైసీపీ నేతలు వినతి పత్రం అందజేశారు. అలాగే జిల్లాలో ఎరువుల కొరత తీవ్రంగా ఉందని, ఎరువులను టీడీపీ గోడవున్లలో ఉంచుకొని కేవలం టీడీపీకి చెందిన వారికే అందిస్తున్నారని, రైతన్నలకు ఎరువులను అందించి తగిన న్యాయం



చేయాలని కోరుతూ డీఆర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యేలు శిల్పా చక్రపాణిరెడ్డి, కాటసాని రాంభూపాల్ రెడ్డి, కాటసాని రామిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష మాట్లాడుతూ.. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తప్పత్రాగి రాత్రి 10గంటల ప్రాంతంలో విధినిర్వహణలో ఉన్న అటవీ శాఖ అధికారుపై దాడిచేసి దుర్భాషలాడుతూ దాదాపు 4గంటల పాటుగా వారిని అటవీశాఖ వాహనంలో దౌర్జన్యం ఎక్కించుకొని హించిన ఘటనపై కూటమి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని, ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా ఎంతటి వారైనా అధికార పక్షంలో ఉన్నా సరే కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా తోలు తీస్తామంటూ పెద్ద పెద్ద మాటలు చెప్పిన సీఎం చంద్రబాబు నాయుడు నేడు గిరిజన సామాజిక వర్గానికి చెందిన అటవీ అధికారులపై దాడిచేసి హింసించిన టీడీపీ ఎమ్మెల్యేపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను నమోదు చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సి ఉండగా కేవలం బెయిలబుల్ సెక్షన్లతో కేసులు నమోదు చేసి చేతులుదులుపుకున్నారని, సీఎం చంద్రబాబు మాటల్లో ఒకటి చేతల్లో మరోకటిలా ఉందన్నారు. డీప్యూటీ సీఎం మరియు అటవీశాఖ మంత్రి అయిన పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం అంటూ కొత్తపలుకులు పలుకుతున్న



ఈయనకు టీడీపీ ఎమ్మెల్యేకు ఒక ధర్మం... మరోకరికి ఒక ధర్మంలా ప్రవర్తించడం చూస్తే పవన్ కళ్యాణ్ మాటలు హీరో సినీ మాడైలాగ్ లుగా ఉన్నాయేతప్ప చర్యలు మాత్రం జీరో అయ్యాయని ఎద్దేవా చేశారు. రెడ్ బుక్ రాజ్యాంగంలో టీడీపీ ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి పేరు కనబడలేదా? అతనిపై చర్యలు లేవా? అని మంత్రి నారాలోకేష్ ను సూటిగా ప్రశ్నించారు. గతంలో బుడ్డా రాజశేఖర్ రెడ్డి డబ్బులకు అమ్ముడుపోయి ఎన్నికల్లో నిలవలేదని గుర్తు చేశారు. బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆగడాల జాబితాను వెల్లడించారు... ప్రధానంగా నాలుగు హత్యకేసుల్లో ప్రమేయం ఉందని ఆరోపించారు, సొంత పార్టీ నేత మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డిపై దాడి దౌర్జన్యం చేశాడని అన్నారు. బూతురాజా, వసూల్ రాజాగా శ్రీశైలం ప్రజలు ఆయనను పిలుస్తున్నారని, నోరు తెరిస్తే బూతులు తప్ప ఒక మంచి మాటఅయినా రాదని పేర్కొన్నారు. ఇటువంటి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను నమోదు చేయాలని, మరోసారి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై విచారణ చేయాలని దోషులను కఠినంగా శిక్షించాలని తెలిపారు. అలాగే బనగానపల్లె నియోజకవర్గంలో ఇటీవల శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రతిష్ట కార్యక్రమంలోమంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సోదరుడు బీసీ భూపాల్ రెడ్డి ఏఆర్ కానిస్టేబుల్ పై చేయి చేసుకోవడం జరిగిందని, అహంకారంతో ఉన్న వీరిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు.

## ఆదివారం నెరవాటి పాలి క్లినిక్ లో ఉచిత మెగా వైద్య శిబిరం.

**నెరవాటి పాలి క్లినిక్, నంద్యాల లయన్స్ క్లబ్ సంయుక్త నిర్వహణ.**

**స్థలం: నెరవాటి పాలి క్లినిక్ గాంధీ చౌక్.**

**స్త్రీ ప్రసూతి, ఎముకలు కీళ్లు, చిన్నపిల్లల వైద్యం, దంత వైద్యం ,సాధారణ వ్యాధుల నిపుణులు శిబిరంలో సేవలందిస్తారు.**

**అవసరమైన పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ.**



ఉచిత మెగా వైద్య శిబిరం కరపత్రాలు విడుదల చేస్తున్న డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ వినోద్, డాక్టర్ సుమన్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర్ రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 22:** నంద్యాల గాంధీ చౌక్ సమీపంలో ఉన్న నెరవాటి పాలి క్లినిక్, నంద్యాల లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీ,ఆదివారం నెరవాటి పాలి క్లినిక్ ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహిస్తున్నారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ,పాలి క్లినిక్ నిర్వాహకులు డాక్టర్ వినోద్, డాక్టర్ సుమన్,రమేష్, హరినాథ్ , నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సోమేసుల నాగరాజు, కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర్ రెడ్డి,కోశాధికారి అమిదేల జనార్ధన్ శిబిరం వివరాలు శుక్రవారం ప్రకటించారు. ఈ వైద్య శిబిరంలో స్త్రీ వ్యాధులు మరియు ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ ఫాతిమా, ఎముకలు, కీళ్ల నిపుణులు డాక్టర్ సుమన్ కుమార్,చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ పబ్బతి దివ్య తేజ, దంత వైద్యులు డాక్టర్ పద్మ ప్రియాంక, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నటరాజ్ వైద్య సేవలు అందిస్తారు. ఎముకల సాంద్రత, పటుత్వాన్ని సూచించే బి.ఎం.డి. పరీక్ష అవసరమైన వారికి ఉచితంగా నిర్వహిస్తారు. అవసరమైన ఇతర పరీక్షలు కూడా నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుంది.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా నంద్యాల పట్టణం పరిసర ప్రాంతాల ప్రజలను కోరారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం 22 ఆగస్టు 2025

# తెలుగు గంగ కార్యాలయంలో రండి... టీ తాగుతూ మాట్లాడుకుందాం.

## ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కె నాగేంద్రప్ప.

**ఆంధ్ర ప్రగతి, నంద్యాల, ఆగస్టు 22:** తెలుగు గంగ కార్యాలయంలో రండి... టీ తాగుతూ మాట్లాడుకుందాం కార్యక్రమం నాగేంద్రప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు, శుక్రవారం నిర్వహించిన రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాన్ని అన్వేషిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్. సూర్యనారాయణ నూతనంగా రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం అనే కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 5వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైనదని, ఈ సందర్భంగా నాగేంద్రప్ప మాట్లాడుతూ గత పాలకులు ఉద్యోగుల బకాయిలు పరిష్కరించాలని సమస్యల తోరణం తో ధర్నాలకు వెళితే ఉద్యోగులను దేశ ద్రోహుల భావించి మన రాష్ట్ర అధ్యక్షులు కె ఆర్ సూర్యనారాయణ ని అరెస్టు చేసే ప్రయత్నం చేశారన్నారు. అయితే ఉద్యోగుల సమస్యల పరిష్కారం చేయని ప్రభుత్వాలు మనకెందుకని మనం నూతనంగా కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పైబడిన ఇంకా ఉద్యోగుల సమస్యలపై స్పందించకపోవడం ఆవేదన కలిగిస్తున్నది అన్నారు. ఇప్పటికే ఉద్యోగులకు సుమారు 35 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం బకాయి ఉందని ఈ మొత్తాన్ని ఎలా చెల్లిస్తారో అర్థం కావడం లేదన్నారు. అందుకని జిల్లా కేంద్రాలు, పరిసర మండలాల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను ఇళ్ల స్థలాల రూపంలో ఉద్యోగులకు





ఇచ్చి ఇవ్వాల్సిన బకాయిలను జమ చేసుకోవడం వలన ఇటు ఇల్లు నిర్మించుకోవాలన్న ఉద్యోగుల కల అటు ప్రభుత్వ బకాయిలు రెండు నెరవేరుతుందని రాష్ట్ర అధ్యక్షులు అభిప్రాయమని నాగేంద్రప్ప పేర్కొన్నారు. దీంతోపాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేస్తున్న ఏకైక సంఘం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘమే అన్నారు. రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం కార్యక్రమంలో కూడా ఏదైనా ఉద్యోగ సమస్యలు ఉంటే తమ సంఘం దృష్టికి తీసుకువస్తే సత్వరం జిల్లా అధికారులతో మాట్లాడి పరిష్కారం కి కృషి చేస్తానని జిల్లా అధ్యక్షులు హామీ ఇచ్చారు. ప్రభుత్వంపై వ్యతిరేకంతో తాము ఎలాంటి కార్యక్రమాలు చేపట్టడం లేదని ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఉద్దేశంతోనే సానుకూలంగా రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం అనే కార్యక్రమం ద్వారా ఉద్యోగుల సమస్యలను కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నామని ఆయన అన్నారు. గడచిన ఐదు సంవత్సరాల కాలంలో రిటైర్డ్ అయిన ఉద్యోగులకు ఇంతవరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందలేదని వారు వారి పిల్లలకు వివాహాధి కార్యక్రమాలు చేసుకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాలను ప్రభుత్వం గుర్తించి సత్వరం ఉద్యోగుల బకాయిల చెల్లింపుకు మార్గాన్ని ఆలోచించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ప్రభుత్వానికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగు గంగ కార్యాలయం ఉప పర్యవేక్షక ఇంజనీరు జవహర్ రెడ్డి, నాన్ టెక్నికల్ పర్సనల్ అసిస్టెంట్ నరసింహా రెడ్డి, కోటేశ్వర రావు, సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. విజయలక్ష్మి, సిటీ అధ్యక్షులు సత్యం, ఉపాధ్యక్షులు చెంచమ్మ, యన్ యం ఆర్. టైమ్ స్కేల్ రాష్ట్ర అధ్యక్షులు సురేష్, వేణుగోపాల్ రెడ్డి, ప్రతినిధులు, ఇతర ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# స్పందన పై స్పందించని అధికారుల పై హైకోర్టులో కేసు వేసిన

## నవజ్యోతి హ్యూమన్ రైట్స్ అధినేత బాలు.



**ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 22:** స్పందన అర్జీలపై స్పందించని ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ భాష ఆర్డీవో మరియు ఓర్వకల్లు ఎమ్మార్వో ల పైన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హై కోర్టు లో నవజ్యోతి హ్యూమన్ రైట్స్ అధినేత పల్ల బాలమద్దిలేటి ఏ బాలు కేసు వేశారు.కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం లోని బ్రాహ్మనపల్లి గ్రామామూలోని ప్రభుత్వ భూమికి పట్టా మరియూ పట్టాదరు పసుపుస్తకములు ఇవ్వమని అనుభవధారులు అనేకసార్లు కర్నూలు జిల్లా కలెక్టర్ కి స్పందన లో ధరకాస్తూ చేసుకున్న పట్టా మరియు పాసుపుస్తకాలు ఇవ్వడములో విఫలమై నిర్లక్ష్యం చేసిన ఓర్వకల్లు ఎమ్మార్వో, కర్నూలు ఆర్డీవో మరియు కర్నూలు జిల్లా కలెక్టర్ ల పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానమైన హైకోర్టు నందు కేసు వేయడం జరిగిందని పల్ల బాలముదిలేటి అలియాస్ బాలు తెలిపారు. ఇకనుండైనా స్పందన లో ఇచ్చిన అర్జీల పై స్పందించి అర్జీ దారులు స్వేచ్ఛగా జీవించే హక్కులను ఊళ్ళంగించవద్దని ఈ మీడియా ముఖముగా తెలియజేసిన, నవజ్యోతి హ్యూమన్ రైట్స్ అధినేత పల్ల బాల మద్దిలేటీ ఏ బాలు తెలిపారు.

# రామ్మోహన్ ఇంటికి చంద్రబాబు

## కుమారుడిని ఎత్తుకుని ముద్దాడిన బాబు





**న్యూఢిల్లీఆగస్టు 22ఆంధ్ర ప్రగతి:** దిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడి నివాసానికి వెళ్లారు. ఇటీ-వల రామ్మోహన్ దంపతులకు జన్మించిన బాబుకు సీఎం దీవెనలు అందించారు. చిన్నారిని ఎత్తుకుని ముద్దాడారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి దంపతులు, కుటుంబసభ్యులతో చంద్రబాబు మాట్లాడారు. దివంగత కేంద్ర మాజీ మంత్రి ఎర్రన్నాయుడితో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేసుకున్నారు. చంద్రాబు రాకతో రామ్మోహన్ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

------------

# మద్యం కేసులో మాజీమంత్రి నారాయణ స్వామి విచారణ



**చిత్తూరు,ఆగస్టు 22ఆంధ్ర ప్రగతి:** ఏపీ మద్యం కేసులో మాజీ మంత్రి, వైకాపా నేత కె.నారాయణ స్వామిని పుత్తూరులోని ఆయన నివాసంలో సిట్ అధికారులు 6గంటల పాటు- ప్రశ్నించారు. వైకాపా హయాంలో మద్యం పాలసీలో మార్పులు, మద్యం ఆర్డర్స్‌లో ఆన్‌లైన్ విధానం తీసేసి మాన్యువల్ తేవడంపైనా ప్రధానంగా విచారించినట్టు- సమాచారం. సిట్ విచారణ అనంతరం నారాయణ స్వామి మీడియాతో మాట్లాడారు. సిట్ అధికారులు నాలుగు ప్రశ్నలు అడిగారు. వారు అడిగిన ప్రశ్నలన్నింటికీ సమాధానం ఇచ్చాను. సిట్ అధికారులు ఎప్పుడు పిలిచినా విచారణకు సహకరిస్తానని తెలిపాను. మరోసారి విచారణకు రావాలని అధికారులు నోటీసు ఇచ్చారని తెలిపారు. వైకాపా హయాంలో కె.నారాయణస్వామి ఎ-క్సై-÷-సజ్‌శాఖ మంత్రిగా పనిచేసిన విషయం తెలిసిందే.

# ఏ ఒక్కరి పెన్షన్ తొలగించలేదు

## వైకాపా దుష్ప్రచారాన్ని తిప్పికొట్టిన మంత్రి

**అమరావతి,ఆగస్టు 22ఆంధ్ర ప్రగతి:** ప్రభుత్వం అర్హుల పెన్షన్లు తొలగిస్తోందని గత కొన్ని రోజులుగా గగ్గోలు పెడుతున్న వైసీపీ పార్టీ నేతల ఆరోపణలను ఏపీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తిప్పికొట్టారు. అవన్నీ పూర్తిగా అవాస్తవాలేనని కొట్టిపడేస్తూ పెన్షన్ల విషయంలో ఎలాంటి తొలగింపులు లేవన్నారు. ప్రభుత్వ విధివిధానాలపై స్పష్టత ఇచ్చారు. కూటమి అధికారం చేపట్టి 15 నెలలు కావొస్తోందని.. ఈ వ్యవధిలో ఒక్క పెన్షన్ కూడా తొలగించలేదని పేర్కొన్నారు.65 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నామని వెల్లడించారు. గత కొన్ని రోజులుగా 4 లక్షల 50 వేలు పెన్షన్లను తొలగించారంటూ వైసీపీ తీవ్ర ఆరోపణలు చేస్తోందని.. దమ్ముంటే ఆధారాలు ఇవ్వాలని సవాల్ విసిరారు. శుక్రవారం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, పేదరికం నుంచి ప్రజలు బయటకు రావాలని ప్రభుత్వం పెన్షన్ ఇస్తోందని అన్నారు. వృద్ధాప్య పెన్షన్ తీసుకుంటు-న్న




చాలామంది సంతృప్తిగా, ఆనందంగా ఉన్నారని తెలిపారు. భర్త చనిపోతే భార్యకు కూడా పెన్షన్ ఇస్తున్నామని.. కానీ, అనర్హులకు పెన్షన్లు రావని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో నకిలీ సర్టిఫికేట్లతో దివ్యాంగుల పెన్షన్ కోసం చాలామంది నమోదు చేసుకున్నారని.. అందుకే 80 వేల మందికి నోటీ-స్ ఇచ్చామని అన్నారు. తగిన సర్టిఫికెట్ చూపిస్తే తిరిగి పెన్షన్ వస్తుందని స్పష్టం చేశారు. అర్హులకు మాత్రమే పెన్షన్ ఇవ్వాలనేది కూటమి ప్రభుత్వం ఉద్దేశమని వెల్లడించారు. 9 నెలల నుంచి పెన్షన్ వెరిఫికేషన్ ప్రాసెస్ జరుగుతోందని..7 లక్షల 95 వేల మంది పెన్షన్ వెరిఫికేషన్ ఇప్పటికే పూర్తయినట్లు- మంత్రి కొండపల్లి పేర్కొన్నారు. హెల్త్ పెన్షన్ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ అధికారులు తనిఖీ చేస్తారని చెప్పారు. 20 వేల మంది డిసేబుల్ లిస్టులో పడిపోయారని.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరినీ వృద్ధాప్య పెన్షన్‌లోకి కన్వర్ట్ చేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు.

# సహస్ర హంతకుడు టెన్త్ బాలుడు?

**కూకట్‌పల్లి:ఆగస్టు 22ఆంధ్ర ప్రగతి:**

కూకట్‌పల్లి, సంగీత్‌నగర్‌లో జరిగిన బాలిక హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ నెల 18వ తేదీన సహస్ర(11) ఇంట్లో హత్యకు గురైన విషయం తెలిసిందే. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం ముక్తా క్యా సా రం గ్రామానికి చెందిన కృష్ణ, రేణుక దంపతులు ఐదేళ్ల నుంచి కూకట్‌పల్లి సంగీత్‌నగర్‌లో కుమార్తె సహస్ర(11), కుమారుడి (7)తో కలిసి ఉంటున్నారు. కృష్ణ స్థానికంగా ఉన్న మెకానిక్ షె డ్ లో పనిచేస్తుండగా, రేణుక ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తోంది. సహస్ర బోయిన్‌పల్లిలోని కేంద్రీయ విద్యాలయంలో ఆరోతరగతి చదువుతోంది. కుమారుడు స్థానికంగా ఉన్న పాఠశాలలో చదువుకుంటున్నాడు. భార్యభర్తలు ఈ నెల 18వ తేదీన విధులకు వెళ్లగా పాఠశాలకు సెలవు కావడంతో సహస్ర ఇంటి వద్ద ఉంది. తమ్ముడికి లంచ్ బాక్స్ తానే పాఠశాలకు వెళ్లి ఇచ్చి వస్తానని సహస్ర చెప్పడంతో తల్లిదండ్రులు విధులకు వెళ్లిపోయారు. మధ్యాహ్నం 12 గంటలకు లంచ్





బాక్స్ తీసుకుని రాలేదని బాలుడి పాఠశాల నుంచి కృష్ణకు ఫోన్ చేయడంతో ఇంటికి వచ్చి చూసేసరికి సహస్ర రక్తం మడుగులో పడిఉంది. కేసు దర్యాప్తు చేసిన పోలీసులు సిసి టివిలను పరిశీలించగా ఎలాంటి క్లూ లభించలేదు. ఈ క్రమంలోనే పోలీసులు ఇంటి పక్కన ఉన్న వారిని విచారించగా,

ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ హత్య జరిగిన రోజు బాలుడు తన ఇంటి పక్కన 15నిమిషాలు దాక్కుని ఉన్నాడని చెప్పాడు. వెంటనే పోలీసులు బాలుడు ఉంటున్న పాఠశాలకు వెళ్లి అదుపులోకి తీసుకుని విచారించాగా ముందుగా ఎదురుతిరిగినట్లు తెలిసింది. తర్వాత పోలీసులు నువ్వు హత్య చేసినట్లు తెలిసిందని, గట్టిగా అడగడంతో హత్య చేసినట్లు ఒప్పుకున్నట్లు తెలిసింది. వెంటనే బాలుడిని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా మొత్తం చెప్పాడు. బాలుడు ఇంట్లో సోదాలు చేసిన పోలీసులు రక్తం మరకలు అంటిన దుస్తులు, లెటర్, కత్తిని స్వాధీనం చేసుకున్నారు. పదోతరగతి చదువుతున్న బాలుడు సహస్ర ఇంటి పక్కనే ఉంటున్నాడు. బాలిక ఇంట్లో చోరీ చేయాలని ముందుగానే ప్లాన్ వేసుకున్న బాలుడు దానికి సంబంధించిన ప్లాన్‌ను పేపర్‌పై రాసుకున్నాడు. చోరీ ఎలా చేయాలి, ఎలా తప్పించుకోవాలి, ఎవరైనా అడ్డు వస్తే ఎలా చంపివేయాలనే విషయాలు రాశాడు. చివరికి దీనికి ఆపరేషన్ డాన్ అనే పేరు పెట్టుకున్నాడు. ఓటిటిలో క్రైం వెబ్ సిరీస్‌ను చూసి చోరీకి ప్లాన్ వేసినట్లు పోలీసులు గుర్తించారు. బాలుడి తల్లిదండ్రులు రెండేళ్ల క్రితం సంగీత్‌నగర్‌కు వచ్చి స్థానికంగా కిరాణా షాపు నిర్వహిస్తున్నారు. బాలిక పుట్టిన రోజుకు కూడా నిందితుడు హాజరైనట్లు గుర్తించారు.

# శ్రీశైలం జలాశయానికి కొనసాగుతున్న భారీ వరద



శ్రీశైలం జలాశయానికి భారీగా వరద ఉధృతి కొనసాగుతోంది. ఎగువన భారీ వర్షాలు కురవడంతో కృష్ణా నది పొంగి ప్రవహిస్తోంది. శ్రీశైలం ప్రాజెక్టు 10 గేట్లను 18 అడుగుల మేరఎత్తి దిగువ నాగార్జునసాగర్‌కు అధికారులు నీటిని విడుదల చేశారు. ఇన్ ఫ్లో 5,40,756 క్యూసెక్కులుండగా ఔట్ ఫ్లో 4,86,440 క్యూసెక్కులుగా ఉంది. పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులుకాగా ప్రస్తుత నీటి మట్టం 882.10 అడుగులుగా ఉంది. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.8070 టిఎంసిలుకాగా ప్రస్తుత నీటి నిల్వ సామర్థ్యం 199.7534 టిఎంసిలుగా ఉంది. విద్యుత్ ఉత్పత్తి కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాలలో కొనసాగుతుంది. **-ఆగస్టు 22ఆంధ్ర ప్రగతి:**

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## ప్రజాస్వామ్యంలో నిరంకుశం పనికిరాదు !



ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భావించే భారతదేశంలో ఆరోగ్యకరమైన రాజకీయ వాతావరణం లేకుండా పోతోంది. అధికారం చేపట్టిన నేతలు నిరంకుశమనే విషసంస్కృతిని పెంచి పోషిస్తున్నారు. అన్ని వ్యవస్థలతో పాటు మీడియా పైనా నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు. తాము కోరుకున్నది మీడియాలో రావాలన్న అహంకారంతో ఉన్నారు. లేకుంటే మాకు వ్యతిరేకంగా మీడియా కథనాలు రాస్తోందని అక్కసు వెళ్లగక్కుతున్నారు. అలాగే మీడియా సంస్థలపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారు. మీడియా ప్రతినిధులను దరిదాపుల్లోకి రాకుండా చూస్తున్నారు. సొంత మీడియాలను ప్రోత్సహిస్తూ..డబ్బా కొట్టుకుంటున్నారు. అహంకారం పతన హేతవు... ఇది అందరికీ తెలుసు.. కానీ మోడీ, మమతా బెనర్జీ, కెసిఆర్,జగన్ వీరంతా అహంకార పాలకులుగా నిలిచిపోతారనడంలో సందేహం లేదు. మోడీ దేశానికి ఏమిచేయలేదని.. మోడీ అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారని అధికారంలో ఉండగా కెసిఆర్ తరచూ మండిపడుతూ వచ్చారు. కానీ కెసిఆర్ అంతకు మించిన అహంకారి అని తెలంగాణలో ఎవరిని అడిగినా చెబుతారు. ఇప్పుడాయన కేవలం తను సృష్టించుకున్న ఏకాంతంలో గడుపుతున్నారు. ప్రజల్లో ఎక్కడా కానరావడం లేదు. ఆయన ఎవరినీ దరిచేరనీయరన్నది కూడా అంతే నిజం. అధికారంలో ఉండగా జనగ్ కూడా అదే తరహాలో ఐదేళ్లు అధికారం ఏలారు. జనాలను దూరంగా పెట్టారు. నిజానికి ప్రజాస్వామ్యంలో అహంకారం, నిరంకుశం పనికిరాదు. మోడీ గురించి విమర్శలు చేస్తున్న ఇండియా కూటమి నేతలు తమగతాన్ని కూడా గుర్తు చేసుకుంటే మంచింది. తమవైపు కూడా జనం చూస్తారని గుర్తించాలి. ప్రజాస్వామ్యంలో ప్రజలే దేవుళ్లు..వారిచ్చే ఓటుతో నిరంకుశంగా కాకుండా.. ప్రజాస్వామ్య యుతంగా పాలన సాగించాలి. ఓట్లేసుకోవడం ఎలాగో తెలుసుకుని రాజ్యమేలుతున్న మన రాజకీయ నేతలు అధికారంలోకి రాగానే ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కేస్తున్నారు.

ప్రజలను పురుగుల్లా చూస్తున్నారు. పోలీసులను తమ గుప్పిట్లో పెట్టుకుని పాలన చేస్తున్నారు. ప్రజల చెంతకు రావడం, వారి గురించి తెలుసుకోవడం అన్నది మరచి పోయారు. ఇలా జరుగుతుందని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ మహాశయుడు ఆనాడు ఊహించి ఉండరు. లేకుంటే ఎక్కడో ఒక దగ్గర చెక్ పాయింట్ పెట్టేవారు. ప్రజలకు చేరువగా ఉండాల్సిన నేతలు ప్రస్తుతం గిరిగీసుకుని తమ బంగళాలు దాటి రావడం లేదు. ప్రజల సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. దేశంలో మిగతా నేతల సంగతెలా ఉన్నా... మోడీ, కెసిఆర్, జగన్‌లు అహంకారంలో తారాస్థాయికి చేరుకున్నారు. నిరంకుశంలో హిట్లర్, మోస్సోలీలను మించారు. మోడీని ప్రశ్నించే ముందు ఈ విషయాలను తమకు తాముగా ప్రశ్నించుకుంటే బాగుండేది. ఇకపోతే తెలంగాణలో కెసిఆర్‌కు ముందు సిఎంలుగా పనిచేసిన వారెవరూ ఎవరు కూడా ఇంత నిరంకుశంగా లేరు. దివంగత ప్రజాయుద్ధనౌక గద్దర్, కోదండరామ్ తదితర తెలంగాణ ఉద్యమకారులను కూడా కెసిఆర్ దూరం పెట్టిన విషయాన్ని జనం చూశారు. ఉమ్మడి ఎపిలో చెన్నారెడ్డి లాంటి నేత కూడా ఇంత నిరంకుశంగా పాలించ లేదు. దివంగత వైఎస్ కూడా ఎప్పుడూ ప్రజల్లో ఉండేవారు. ఇప్పుడు విభజన తరవాత అటు కెసిఆర్, ఇటు జగన్ పాలనా పగ్గాలు చేపట్టాక నిరంకుశంగా వ్యవహరించడంతో పాటు ఎదుటి పార్టీలను, వ్యక్తులను గంజిలో ఈగ తీసినట్లుగా వ్యవహరించారు. రాష్ట్రాలను అప్పులకుప్పగా తయారు చేశారు. అందుకే జనం వారిని కూడా నిరంకుశంగానే దూరం పెట్టారు. ప్రజాసంక్షేమం పేరుతో డబ్బుల పందేరంతో ఖాజానాను ఊడ్చేస్తున్న నాయకులు ఎప్పటికైనా జవాబుదారీగా ఉండాల్సిందే. అధికారంలో ఉన్న వారు నిజంగా మంచి పనులు చేస్తే ప్రజలు వారిని దూరం పెట్టరు. ప్రజలు నానా అవస్థలు పడుతున్నా వాటిపై పట్టింపు లేకుండా పాలన సాగిస్తున్నారు. ఇక బిజెపి విషయానికి వస్తే..అన్ని రాష్ట్రాల్లో పాగా వేయాలన్న సంకల్పం ఉంటే మంచిదే. అందుకు మంచి పనులు చేస్తే చాలు. ప్రజలకు ఉద్యోగ,ఉపాధి కల్పించి, జిఎస్టీ వాయింపులు లేకుండా చేసి, ధరలను అదుపులో పెట్టగలిగితే ప్రజలే నేరుగా వచ్చి ఓటేసి బిజెపిని అక్కున చేర్చుకుం టారు. అలా జరగడం లేదు కనుకనే హిమాచల్, కర్నాటకలో దెబ్బకొట్టారు. ఈ క్రమంలో మోడీ కూడా ఆత్మపరిశీలన చేసుకోవాలి. తమ పాలన అంతా బ్రహ్మాండంగా ఉందన్న అహంకారంలో ప్రధాని మోడీ ఉన్నారు. ఎంతో గొప్ప పాలన అందిస్తున్నామని చాటుకుంటున్నారు. త్వరలోనే రెండు రాష్ట్రాలలో జరుగ బోయే అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కోవాల్సి ఉంది. ఈ ఎన్నికలకు ముందు అయినా బిజెపిని ప్రజలకు చేరువ చేసేలా మోడీ ప్రజలకు చేరువ కావాలి. ప్రజాస్వా మ్యాన్ని, హక్కులను, న్యాయాన్ని ప్రభుత్వాన్ని, వ్యవస్థలను కాపాడుకోవాల్సి ఉంది. పాలకులు ఇది గమనించి తమపనితీరును మెరుగు పర్చుకుంటే మంచిది. అలాకాకుండా నాయకలు తమ అహంకాన్ని వీడక పోతే కాలగర్భంలో కలసిపోక తప్పదు. ప్రజలతో మంచి అనిపించుకునేలా నిర్ణయాలు తీసుకోవాలి. కేంద్రంలో అయినా రాష్ట్రాల్లో అయినా పాలకులు నిజాయితీగా సాగాలి. ప్రజలకు మేలు చేసే నిర్ణయాలు తీసుకోవాలి.

## పార్లమెంట్ వద్ద భద్రతా వైఫల్యం

### భద్రతా సిబ్బంద కళ్లుగప్పి గోడదూకిన ఆగంతకుడు

### వెంటనే అప్రమత్తం అయిన పట్టుకున్న సిబ్బంది



**న్యూఢిల్లీ,ఆగస్టు 22ఆంధ్ర ప్రగతి:** పార్లమెంట్‌లోని భద్రతా సిబ్బంది వైఫల్యం మరోసారి బహిర్గతమైంది.ఓ ఆగంతకుడు గోడ దూకి పార్లమెంట్ భవనంలోకి చొరబడ్డాడు. భద్రతా సిబ్బంది వెంటనే అప్రమత్తమై.. అతడిని అదుపులోకి తీసుకుంది. శుక్రవారం ఉదయం ఒక వ్యక్తి రైలు భవనం వైపునున్న చెట్టు ఎక్కి.. కొత్త పార్లమెంట్ భవనంలోని గరుడ గేట్ వద్ద కిందకి దూకి పార్లమెంట్ భవనంలోకి ప్రవేశించాడు. ఈ విషయాన్ని అక్కడే ఉన్న భద్రతా సిబ్బంది చూసి.. అతడిని వెంటనే అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని పార్లమెంట్ భద్రతా సిబ్బంది కార్యాలయానికి తరలించి.. విచారిస్తున్నారు. పార్లమెంట్ వర్షా కాల సమావేశాలు ముగిసిన ఒక రోజు తర్వాత ఈ సంఘటన చోటు చేసుకోవడం గమనార్హం. ఈ సమావేశాలు ఆగస్టు 21వ తేదీన ముగిసిన సంగతి తెలిసిందే. గత ఏడాది సైతం ఈ తరహా ఘటన చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. 20 ఏళ్ల వయస్సు ఉన్న వ్యక్తి పార్లమెంట్ గోడ దూకి అనెక్స్ భవనం ఆవరణలోకి ప్రవేశించాడు. షార్ట్స్, టీ షర్ట్ ధరించిన ఆ యువకుడిని సీఐఎస్ఎఫ్ సిబ్బంది పట్టుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. అతడు ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనీష్‌గా గుర్తించారు. అతడి వద్ద ఎటువంటి ఆయుధాలు లభ్యం కాలేదు. అయితే అతడి మానసిక పరిస్థితి సరిగ్గా లేదని పోలీసులు తెలిపారు. ఇక రెండేళ్ల క్రితం పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగుతున్న వేళ.. లోక్‌సభలో పబ్లిక్ గ్యాలరీలో కూర్చొన్న ఇద్దరు యువకులు ఆ తర్వాత సభలో దూకి సభ్యులను భయభ్రాంతులకు గురి చేశారు. లోక్‌సభలోని పబ్లిక్ గ్యాలరీ వద్ద కూర్చొన్న ఇద్దరు యువకులు సభలోకి దూకి గందరగోళం సృష్టించారు. రంగుల పొగను వదిలి అందరినీ భయభ్రాంతులకు గురిచేశారు. అదే సమయంలో పార్లమెంట్ వెలుపల కూడా ఇద్దరు వ్యక్తులు ఇదేరకమైన నిరసనను చేపట్టారు. ఈ ఘటన తర్వాత పార్లమెంట్‌లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఈ ఘటన పార్లమెంట్‌లోని భద్రతా వైఫల్యాన్ని బయటపెట్టింది. అనంతరం పార్లమెంట్ భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. 2001, డిసెంబర్ 13వ తేదీ పార్లమెంట్‌పై ఉగ్రవాదులు దాడికి యత్నించారు. ఈ అంశంపై చర్చ జరుగుతున్న రోజే.. ఈ ఆగంతకులు సభలోకి ప్రవేశించి గందరగోళం సృష్టించడం గమనార్హం. గతేడాది ఆగస్టులో కూడా ఈతరహా ఉల్లంఘన చోటుచేసుకుంది. ఓ యువకుడు పార్లమెంట్ గోడ దూకి లోపలికి చొరబడేందుకు యత్నించాడు. నిందితుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనీశ్‌గా పోలీసులు గుర్తించారు. అప్పుడు నిందితుడి వద్ద ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు. అతడి మానసిక పరిస్థితి సరిగా లేదని అప్పట్లో పోలీసులు వెల్లడించారు.

## బిజెపికి బీ టీమ్‌గా వైసిపి

### ముసుగు తొలగిందన్న షర్మిల



**విజయవాడ,ఆగస్టు 22ఆంధ్ర ప్రగతి:** బిజెపికి వైసిపి పార్టీ బిటీమ్ అని నిజ నిర్ధారణ జరిగిందని ఎపి పిసిసి అధ్యక్షురాలు షర్మిల తెలిపారు. బిజెపి ముందు వైసిపి ముసుగు మళ్లీ తొలగించిందని అన్నారు. ఈ సందర్భంగా షర్మిల మీడియాతో మాట్లాడుతూ..ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఎన్డియే అభ్యర్థికి మద్దతుతో మరోసారి తేటతెల్లమైందని, రాష్ట్రంలో ప్రతిపక్షం ముసుగులో ఉన్నది కూడా నరేంద్ర మోడీ పక్షమే తేలిందని ఎద్దేవా చేశారు. అవినీతి కేసులకు భయపడి బిజెపికి వైసిపి మళ్లీ దాసోహం అంటోందని మండిపడ్డారు. ఓటు- చోరితో (÷ఎష၊ షర၊÷బిష) రాజ్యాంగం ఖూనీ అయ్యేది వైసిపికి కనిపించడం లేదా? అని విమర్శించారు. ఒక తెలుగు బిడ్డ, న్యాయ నిపుణుడు సుదర్శన్ రెడ్డిని ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెడితే మద్దతు ఇవ్వలేరా?, తెలుగు ప్రజలకు చేసిన ద్రోహం కాకపోతే మరేంటో వైసిపి చెప్పాలని షర్మిల నిలదీశారు.

## పవన్‌తో అటవీ సిబ్బంది భేటీ




**అమరావతి,ఆగస్టు 22ఆంధ్ర ప్రగతి:** ): శ్రీశైలంలో టీడీపీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తన అనుచరులతో కలిసి... ఫారెస్ట్ సిబ్బందిని అర్ధరాత్రి కార్లలో తిప్పుతూ చిత్రహింసలకు గురి చేయటం కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్.. ఎమ్మెల్యే బుడ్డాపై కేసు నమోదు చేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. శుక్రవారం అటవీశాఖ మంత్రి అయిన పవన్ కళ్యాణ్ ను కలిసి తమ గోడు విన్నవించుకున్నారు ఫారెస్ట్ సిబ్బంది. ఇదిలా ఉండగా.. ఈ కేసులో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని ఏ2 గా చేర్చి.. జనసేన నేత అశోక్ రౌత్ ను ఏ1 గా చేర్చడం హాట్ టాపిక్ గా మారింది. ఇద్దరిపైనా బెయిలబుల్ కేసులు పెట్టడం గమనార్హం. అయితే.. టీ-డీపీ ఎమ్మెల్యేను తప్పించేందుకే ఈ కేసులో ఏ2 గా చేర్చారని, తమ పార్టీ నేతను ఏ1 గా చేర్చారని ఆరోపిస్తున్నారు జనసేన శ్రేణులు.

## గోదావరికి తగ్గిన వరద ఉద్ధృతి

### భద్రాచలం వద్ద నెమ్మదించిన గోదావరి -కృష్ణానదికి కొనసాగుతున్న ప్రవాహం

**హైదరాబాద్,ఆగస్టు 22ఆంధ్ర ప్రగతి:**

ఎగువన కురిసిన భారీ వర్షాలు, వస్తున్న వరదతో ఉగ్రరూపం దాల్చిన గోదావరి క్రమంగా తగ్గుముఖం పడుతోంది. గురువారం రాత్రి 8 గంటలకు భద్రాచలం వద్ద నీటిమట్టం 51.9 అడుగులు ఉండగా వరద ప్రవాహం 13.66 లక్షల క్యూసెక్కులుగా నమోదైంది. రాత్రి 11 గంటలకు నీటిమట్టం తగ్గుముఖం పట్టి 51.4 అడుగులకు చేరింది. బుధవారం అర్ధరాత్రి 12 గంటలకు 48.6 అడుగులు ఉండగా గురువారం తెల్లవారుజామున 3 గంటలకు 49.5 అడుగులకు పెరిగింది. ఉదయం 6 గంటలకు 50.3, 9 గంటలకు 50.9, మధ్యాహ్నం 12 గంటలకు 51.4, 3 గంటలకు 51.9 అడుగులకు చేరింది. 5 గంటల పాటు- అదేస్థాయిలో నిలకడగా కొనసాగింది. రాత్రి 9 గంటలకు 51.7, 10 గంటలకు 51.5, 11 గంటలకు 51.4 అడుగులకు తగ్గింది. శుక్రవారం తెల్లవారుజాముకల్లా ఈ ప్రవాహం మరింత తగ్గినట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు. వివిధ ప్రాజెక్టులకు వరద ప్రవాహం కొనసాగుతోంది. గురువారం దుమ్ముగూడెం (సీతమ్మసాగర్)కు 13.23 లక్షల క్యూసెక్కుల వరద వచ్చి చేరింది. సమ్మక్క సాగర్ (తుపాకులగూడెం) బ్యారేజీకి 8.26 లక్షలు, మేడిగడ్డకు 7.40 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఎ÷-లో రాగా.. వచ్చింది వచ్చినట్లే దిగువకు వదిలిపెట్టారు. గోదావరి ఉధృతితో తెలంగాణ-ఏపీ సరిహద్దులోని అల్లూరి జిల్లా యటపాక మండలం రాయనిపేట వద్ద జాతీయ రహదారిపై వరద నీరు వచ్చి చేరింది. ముందు జాగ్రత్తగా వాహనాల రాకపోకలను నిలిపివేశారు. భద్రాచలం-చర్ల మార్గంలో కూడా రాకపోకలకు అంతరాయం



ఏర్పడింది. గోదావరి ఉగ్రరూపంతో ఏపీలోని ఏలూరు జిల్లా వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో 29 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ రెండు మండలాల్లో లోతట్టు- ప్రాంతాలు, రహదారులపైకి వరద చేరుకోవడంతో బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. శబరి నది ఉధృతి కారణంగా వేలేరుపాడు మండలంలోకి వరద అంతకంతకు పెరుగుతూనే ఉంది. భద్రాచలం నుంచి దిగువకు 13.60 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుండటంతో వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లోని గ్రామాలను వరద చుట్టుముట్టింది. కుక్కునూరు మండలంలో 1,222 కుటుంబాలు, వేలేరుపాడు మండలంలో 2,468 కుటుంబాలు ముంపు బారిన పడ్డాయి. కర్ణాటకలో కురుస్తున్న వర్షాలతో కృష్ణా, భీమా, తుంగభద్ర నదులకు వరద పెరుగుతోంది. శ్రీశైలం ప్రాజెక్టుకు 5.40 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టు అధికారులు పది గేట్లు- ఎత్తి 4.20 లక్షల క్యూసెక్కులను నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు 4.32 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. 26 క్రస్ట్ గేట్ల నుంచి 3.81 లక్షల క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. జల విద్యుత్ కేంద్రాల్లో జోరుగా ఉత్పత్తి జరుగుతోంది. జూరాల, సుంకేసుల నుంచి పెరుగుతూనే ఉంది. జలాశయం ఇన్‌ఫ్లో 5,40,756 క్యూసెక్కులు కాగా.. ఔట్‌ఫ్లో 5,16,493 క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 30 వేల క్యూసెక్కులు, ఎడమగట్టు- విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు- విద్యుత్ కేంద్రం నుంచి 29,648 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. 10 స్పిల్‌వే గేట్ల ద్వారా 4,21,530 క్యూసెక్కుల నీరు నాగార్జునసాగర్‌కు విడుదల అవుతోంది. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు నీటిమట్టం 882.10 అడుగులకు చేరింది. ప్రస్తుతం ప్రాజెక్టు నీటి నిల్వ 199.73 టీ-ఎంసీలుగా కొనసాగుతోంది. శ్రీశైలం నుంచి భారీగా నీరు విడుదలవుతుండటంతో దిగువన ఉన్న నాగార్జునసాగర్ జలాశయానికి వరదనీరు పోటెత్తుతోంది. సాగర్‌కు 4.45 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఎ÷-లో వస్తుండగా.. 26 గేట్లు- ఎత్తి..4.18 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. 22 గేట్లను 10 అడుగల మేర, నాలుగు గేట్లను 13 అడుగుల మేర ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. స్పిల్‌వే ద్వారా 3.67 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల అవుతోంది. కుడి కాల్వకు 9,019 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 6,401 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 583.20 అడుగుల నీటి మట్టం ఉంది. సాగర్ పూర్తి నీటినిల్వ సామర్థం 312.04 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 292.24 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

---

## పిఠాపురంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు

### మహిళలకు చీరెలు పంపిణీ చేసిన నాగబాబు సతీమణి

**కాకినాడ,ఆగస్టు 22ఆంధ్ర ప్రగతి:** పిఠాపురం శ్రీ ఉమా కుక్కుటేశ్వర స్వామి దేవస్థానంలో జనసేన ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. పాదగయ పుణ్యక్షేత్రానికి అధిక సంఖ్యలో మహిళలు తరలివచ్చారు. ఎమ్మెల్సీ నాగబాబు సతీమణి పూజల్లో పాల్గొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 10,000 మంది మహిళలకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చీరలు పంపారు. పూజా కార్యక్రమం అనంతరం మహిళలకు చీర, కుంకుమ కిట్లను పంపిణీ చేశారు.జనసేన ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. ఈ పూజల్లో ఎమ్మెల్సీ నాగబాబు సతీమణి పద్మజ పాల్గొని వ్రతమాచరించారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పంపించిన చీరలు, పసుపు, కుంకుమ కిట్లను ఆమె పంపిణీ చేశారు.




# గోవాలో చిరు బర్త్‌డే వేడుకలు

## కేక్ కట్‌చేసి తినిపించిన చెర్రీ -మీరెప్పటికీ మా హీరో అంటూ వీడియో షేర్

మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు సందర్భంగా ఆయన తన కుటుంబంతో కలిసి గోవాలో వేడుకలు జరుపుకున్నారు. బర్త్‌డే వేడుకలు ఎంతో ఘనంగా, సంతోషంగా జరుగుతున్నాయి. అభిమానులు, సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు సోషల్ మీడియా వేదికగా చిరుకు శుభాకాంక్షలు తెలుపుతూ పోస్ట్‌లు చేస్తున్నారు. ఈ సందర్భంగా చిరు తనయుడు మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ తన తండ్రికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఓ ఎమోషనల్ వీడియోను షేర్ చేశాడు. వీడియోలో చరణ్ తండ్రికి కేక్ తినిపిస్తూ, చిరు పాదాలకు నమస్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నాడు. ఆ తర్వాత ఇద్దరూ ప్రేమతో ఆలింగనం చేసుకున్నారు. చిరంజీవి కూడా చరణ్‌కు కేక్ తినిపిస్తూ కుమారుడిపై తనకున్న ప్రేమని తెలియజేశారు. అయితే రామ్



చరణ్ తన తండ్రికి శుభాకాంక్షలు తెలియజేస్తూ పెట్టిన పోస్ట్ అందరిని టచ్ చేసింది. 'ఇది కేవలం మీ పుట్టినరోజు మాత్రమే కాదు నాన్న... ఇది మీ లాంటి గొప్ప వ్యక్తికి జరుపుతున్న గొప్ప సంబరమూ! నా హీరో, నా గైడ్, నా ప్రేరణ మీరు. నా ప్రతి విజయం, నేను మోసే విలువలు అన్నీ మీ నుంచే వచ్చాయి. 70 ఏళ్ల వయసులో కూడా మీరు మా హృదయంలో యువకుడిగా ఉండి, మాకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. మీరు ఆనందంగా, ఆరోగ్యంగా మరెన్నో సంవత్సరాలు ఉండాలని ప్రార్థిస్తున్నాను. ఎవరైనా కోరుకునే ఉత్తమ తండ్రిగా ఉన్నందుకు ధన్యవాదాలు నాన్న అంటూ రామ్ చరణ్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఈ పోస్ట్ క్షణాల్లోనే వైరల్‌గా మారింది. మెగా అభిమానులు ఈ వీడియోను పెద్దఎత్తున షేర్ చేస్తూ హ్యాష్‌ట్యాగ్‌లతో సోషల్ మీడియాని షేక్ చేస్తున్నారు.



# టిడిఆర్ సినిమా షురూ

టి.డి.ఆర్ సినిమాస్ బ్యానర్ మీద ప్రొడక్షన్ నెంబర్.1 గా కుంచం శంకర్ దర్శకత్వంలో తలారి దినకరణ్ రెడ్డి నిర్మిస్తున్న చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు గురువారం నాడు ఘనంగా జరిగాయి. ముహూర్తపు సన్నివేశానికి రామ్ అబ్బరాజు క్లాప్ నివ్వగా, ప్రశాంత్ కుమార్ దిమ్మెల కెమెరా స్విచాన్ చేసి గౌరవ దర్శకత్వం వహించారు. రామ్ అబ్బరాజు, ప్రశాంత్ దిమ్మెల, అడిదాల విజయ్‌పాల్ రెడ్డి స్క్రిప్ట్ అందించారు. పవన్ కేసరి, కావ్యా కళ్యాణ్ రామ్ జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి విజయ్ బుల్గానిన్ సంగీతాన్ని అందించనున్నారు.ఇక ఈ మూవీ ప్రారంభోత్సవం సందర్భంగా హీరో పవన్ కేసరి మాట్లాడుతూ "నా బాల్య స్నేహితుడు సన్నీ స్థాపించిన ఈ బ్యానర్ మీద సినిమా (%ఖీఱశ్రీఎ ఝఅ-అవతీ%) చేస్తుండటం ఆనందంగా ఉంది. విజయ్ మంచి సంగీతాన్ని ఇవ్వబోతోన్నారు"అని అన్నారు. తలారి హేమావతి రెడ్డి మాట్లాడుతూ "పవన్, కావ్యతో పని చేస్తుండటం ఆనందంగా ఉంది. శంకర్ ఓ మంచి కథతో రాబోతోన్నారు. త్వరలోనే ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది"అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ కావ్యా కళ్యాణ్ రామ్, డైరెక్టర్ కుంచం శంకర్, విజయ్ బుల్గానిన్ తదితరులు పాల్గొన్నారు.

# మన శంకర వరప్రసాద్

## వెంకటేశ్ వాయిస్‌తో విడుదల




మెగా157। మెగాస్టార్ చిరంజీవి అభిమానులకు 2025 పుట్టినరోజు మరపురాని వేడుకగా మారబోతోంది. ఫ్యాన్స్ ఆశించినట్లుగానే క్రేజీ అప్‌డేట్స్ వరుసబెట్టి వచ్చేస్తున్నాయి. మెగా అభిమానులు మాత్రమే కాదు, సినీ ప్రేక్షకులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిరంజీవి - అనిల్ రావిపూడి సినిమా -టైటిల్, గ్లింప్స్ ఎట్టకేలకి విడుదలైంది.చిరంజీవి -అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందుతోన్న సినిమా -టైటిల్‌ను అధికారికంగా ఖరారు చేశారు. 'మన శంకర వరప్రసాద్ గారు అనే -టైటిల్ కొద్ది రోజులుగా ఫిల్మ్ నగర్‌లో చక్కర్లు కొడుతుండగా, అదే -టైటిల్‌ని అఫీషియల్‌గా ప్రకటించారు. ఈ -టైటిల్‌ను విక్టరీ వెంకటేష్ వాయిస్ ఓవర్‌తో అందించడం స్పెషల్ హైలైట్. చిరంజీవి, వెంకటేష్ మధ్య మంచి స్నేహబంధం ఉండటంతో, ఈ ప్రాజెక్ట్‌లో వెంకీ కీలక పాత్రలో కనిపించనున్నారు. గ్లింప్స్ లో చిరంజీవి సూట్ ధరించి సిగరెట్ తాగుకుంటూ అలా వస్తుండడం చూసి ఫ్యాన్స్ ఆనందం అంతా ఇంతా కాదు. చివరిలో గుర్రం పట్టుకొని నడుచుకుంటూ వచ్చే షాట్ కూడా అదిరిపోయింది. ఇక మన శంకర వర ప్రసాద్ గారు పండక్కి వస్తున్నారు అంటూ వెంకీ చెప్పడం మరో హైలైట్ అయింది. ఈ సినిమా 2026 సంక్రాంతికి థియేటర్లలోకి రాబోతోంది. గతంలో అనిల్ - వెంకటేష్ కాంబినేషన్‌లో వచ్చిన ఎఫ్2, ఎఫ్3 వంటి హిట్ కామెడీ ఎంటర్-టైనర్లు సంక్రాంతికి రిలీజై ఘన విజయం సాధించిన నేపథ్యం చూస్తే, ఈసారి కూడా అదే మ్యాజిక్ రిపీట్ కావొచ్చన్న అంచనాలు బలపడుతున్నాయి. చిరంజీవి నటిస్తున్న ఫ్యాంటసీ డ్రామా 'విశ్వంభర' నుంచి గ్లింప్స్ ఇప్పటికే రిలీజ్ కాగా, ఇది అలరించింది. ఈ చిత్రం 2026 వేసవిలో థియేటర్లలోకి వచ్చే అవకాశముంది. ఇక ఈ రోజు సాయంత్రం చిరంజీవి - బాబీ కొల్లి కాంబోలో మరో కొత్త సినిమా అనౌన్స్‌మెంట్ ఉంటు-ంది. 'వాల్తేరు వీరయ్య' తరహాలోనే మాస్ మజా ఉన్న సినిమా ఉండబోతుందని సమాచారం. ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మించనుంది.

# అఖండ-2 విలన్ ఆది పినిశెట్టి

నందమూరి బాలకృష్ణను చూసినవాళ్లెవరైనా ఆయన ఎనర్జీకి ఫిదా అయిపోవాల్సిందే. తాజాగా టాలెంటెడ్ యాక్టర్ ఆది పినిశెట్టి కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. బాలయ్యతో కలిసి నటించడం ఓ ప్రత్యేక అనుభవంగా మిగిలిందని చెబుతూ, బాలకృష్ణ గారు ఒక వ్యక్తి కాదు... ఓ శక్తి. ఆయన ఒరిజినల్ గా స్క్రీన్ మీద కనిపించేలా నిజ జీవితంలోనూ పవర్ హౌస్ లాంటి వ్యక్తిత్వం కలవారు అంటూ పొగడ్తల వర్షం కురిపించారు. తెలుగులో మోస్ట్ అవైటెడ్ మూవీగా వస్తున్న అఖండ 2 కోసం బాలయ్య-బోయపాటి శ్రీను మళ్లీ కలిశారు. ఈ సినిమాలో ఆది పినిశెట్టి విలన్ పాత్రలో కనిపించనున్నాడు. ఈ విషయమై ఓ ఇంటర్వ్యూలో స్పందించిన ఆయన, బాలయ్య గారి పనితీరు, కష్టపడే



తత్వం చాలా మందికి స్ఫూర్తిదాయకం. స్క్రీన్ పైనా, ఆఫ్ స్క్రీన్ పైనా ఆయన ఎనర్జీ అసాధారణం అన్నారు. బోయపాటి శ్రీను దర్శకత్వ శైలిపై ఆది ప్రశంసలు కురిపిస్తూ, ఆయన డైరెక్షన్‌లో ఓ మ్యాజిక్ ఉంటుంది. బాలయ్య- బోయపాటి కాంబినేషన్ అంటేనే ఆడియన్స్‌లో భారీ అంచనాలు ఉంటాయి. అలాంటి సినిమా లో నాకూ ఛాన్స్ రావడం అదృష్టంగా భావిస్తున్నాను' అన్నారు. గతంలోనూ బోయపాటి దర్శకత్వంలో పనిచేసిన అనుభవం ఉందని, ఈ సారి మరింత బలమైన పాత్ర దక్కిందని వెల్లడించారు ఆది. తనకు విలన్ పాత్రల్లో నటించడంపై ఉన్న ఆసక్తిని వెల్లడించిన ఆది, విలన్ క్యారెక్టర్లకు ఎలాంటి పరిమితులు ఉండవు. అవి నటనకు విశేషమైన అవకాశాలు కలిగిస్తాయి. మంచివాడు కాదు, చెడ్డవాడు కాదు, మిడిల్‌లో ఉండే పాత్రలే ఎక్కువ బలాన్నిస్తాయి. అందుకే విలన్ పాత్రలు నాకు ఎక్కువ ఇష్టంగా ఉంటాయి అని అన్నారు. ఇక అఖండ 2 సినిమాను సెప్టెంబర్ 25న విడుదల చేయాలని మొదట భావించగా, పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో జాప్యం వల్ల సినిమా వాయిదా పడే అవకాశం ఉందని ఫిలింనగర్ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. ప్రగ్యా జైస్వాల్, సంయుక్త మీనన్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సంగీతం అందిస్తున్నారు.

# సమంతతో 200 కోట్ల ఎక్స్ పెరిమెంట్..?

సౌత్ స్టార్ హీరోయిన్ సమంత ఈమధ్యనే తన 15 ఏళ్ల సినీ వసంతాలను పూర్తి చేసుకుంది. ఇన్నేళ్ల జర్నీలో సమంత ఎంతోమంది అభిమానులను సంపాదించుకుంది. ఇలా వచ్చి అలా కనుమరుగయ్యే హీరోయిన్స్ ఉన్న ఈ టైం లో ఏమాయ చేసావే సినిమాతో పరిచయమై తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించుకుంది అమ్మడు. కెరీర్ లో స్టార్ క్రేజ్ ని త్వరగానే అందుకుంది సమంత. తొలి సినిమా హిట్ ఆ తర్వాత రాజమౌళి దృష్టిలో పడి ఈగ ఛాన్స్ రావడం. అది కూడా సూపర్ హిట్ అవ్వడం మహేష్, ఎన్ టీ ఆర్ ఇలా స్టార్స్ తో నటించడంతో అమ్మడి రేంజ్ మరింత పెరిగింది. తెలుగులో స్టార్ అయిన సమంత అటు తమిళ్ లో కూడా అదే రేంజ్ ఫాం కొనసాగించింది. అక్కడ కూడా స్టార్స్ తో కలిసి జత కట్టి సత్తా చాటింది సమంత. ఐతే ప్రతి హీరోయిన్ కి కెరీర్ లో కొంత బ్యాడ్ టైం నడుస్తుంది. ఆ టైం ని కూడా చాలా సమర్ధవంతంగా ఫేస్ చేసింది సమంత. ఇక పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్ లో ఇబ్బందులు ఆమెను మరింత వెనక్కి నెట్టాయి. మయోసైటిస్ వల్ల సమంత దాదాపు రెండేళ్ల పాటు సినిమాలకు దూరంగా ఉంది. తెలుగులో విజయ్ దేవరకొండతో ఖుషి సినిమా చేసిన సమంత ఆ తర్వాత మరో సినిమాకు సైన్ చేయలేదు. ఐతే ఆఫ్టర్ లాంగ్ టైం సమంత శుభం సినిమాలో క్యామియో రోల్ చేసింది. ఐతే అది కూడా తన సొంత ప్రొడక్షన్ లో సినిమా కాబట్టే ఆ మూవీలో నటించింది. సమంత ఎప్పుడు వెనకపడ్డా కూడా దానికి డబుల్ ఫోర్స్ తో మళ్లీ ముందుకొస్తుంది. సమంత లీడ్ రోల్ లో రక్త్ బ్రహ్మాండ్.. ఈమధ్యనే సిటాడెల్ సీరీస్ తో బాలీవుడ్ ఆడియన్స్ ని అలరించిన సమంత. నెక్స్ట్ రాజ్ అండ్ డీకే చేస్తున్న 200 కోట్ల ప్రాజెక్ట్ లో నటిస్తుందని తెలుస్తుంది. రాజ్ అండ్ డీకే తో సమంత కాంబినేషన్ లో ఫ్యామిలీ మ్యాన్ 2, సిటాడెల్ సీరీస్ లు వచ్చాయి. ఈ క్రమంలోనే ఆ దర్శక ద్వయం నెక్స్ట్ రక్త్ బ్రహ్మాండ్ అంటూ ఒక సీరీస్ ని చేస్తున్నారు. నెట్ ఫ్లిక్స్ నిర్మిస్తున్న ఈ వెబ్ సీరీస్ 200 కోట్ల బడ్జెట్ తో భారీగా ఉండబోతుందట. ఇందులో సమంత లీడ్ రోల్ లో నటిస్తుంది. సమంతతో అంత బడ్జెట్ తో సీరీస్ అంటే రిస్క్ అనే చెప్పొచ్చు. కానీ సబ్జెక్ట్ మీద ఉన్న కాన్ ఫిడెన్స్ తో ముందుకెళు_న్నారట.



# రామ్ గోపాల్ వర్మలా తయారవుతున్నావన్నారు

## : బాలీవుడ్‌పై అనురాగ్ కశ్యప్ సంచలన వ్యాఖ్యలు

ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు, నటుడు అనురాగ్ కశ్యప్ హిందీ చిత్ర పరిశ్రమపై, తన వ్యక్తిగత జీవితంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ముంబైలోని వాతావరణం తనను మానసికంగా కుంగదీసిందని, చాలామంది తనను కాపాడే నెపంతో 'రామ్ గోపాల్ వర్మ దారిలో వెళుతున్నావు' అంటూ వ్యాఖ్యానించారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ముంబైని వదిలి దక్షిణాదికి మకాం మార్చానని, ఇక్కడ ప్రశాంతమైన జీవితాన్ని గడుపుతున్నానని ఆయన స్పష్టం చేశారు.తాజాగా ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అనురాగ్ తన మనసులోని మాటను బయటపెట్టారు. "హిందీ చిత్ర పరిశ్రమలో నిర్మాతలు కేవలం బాక్సాఫీస్ లెక్కలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. సృజనాత్మకతను పట్టించుకోవడం లేదు. నా అభిప్రాయాలను ముక్కుసూటిగా చెబుతాననే కారణంతో నన్ను చెడుగా చూశారు. నాతో ఉంటే స్టూడియోల నుంచి అవకాశాలు రావని చాలామంది నన్ను దూరం పెట్టారు" అని ఆయన వాపోయారు.ఈ క్రమంలో తాను తీవ్రమైన డిప్రెషన్‌లోకి



వెళ్లానని అనురాగ్ తెలిపారు. నెట్‌ఫ్లిక్స్ కోసం తాను ఎంతో ఇష్టపడి చేస్తున్న 'మాగ్జిమమ్ సిటీ' అనే ప్రాజెక్ట్ అకస్మాత్తుగా ఆగిపోవడం తనను మరింత కుంగదీసిందన్నారు. "ఆ సమయంలో నేను హిందీ సినిమాలు చూడటం పూర్తిగా మానేశాను. కొత్త దర్శకులు, ముఖ్యంగా మలయాళ చిత్రాలను ఎక్కువగా చూడటం మొదలుపెట్టాను" అని పేర్కొన్నారు.